జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 23, ఆగస్టు 2024

## డిజిటల్ మీడియాలో..

# జయహో "మహానాడు"









## 1,51,838 మంది మహానాడు

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్

మార్చి 1న ప్రారంభమైన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

## మా అభిమాన పాఠకుల అనుబంధానికి వందనం



సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో

బోడెపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 23, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## వారి ధైర్యమే.. ఆయన!

విశాఖపట్నం, మహానాడు:
ప్రమాదం చెప్పి రాదు... కానీ వెంటనే వాటి మీద డిజాస్టర్ రికవరీ చర్యలు చేపట్టడంలో యావత్తు యంత్రాగాన్ని మిగతా.. 2లో





## ధైర్యంగా ఉండండి.. నేనున్నా..

- అచ్యుతాపురం సెజ్‌లో ఎసెన్షియా ఫార్మా ప్రమాద ఘటనాస్థలిని పరిశీలించిన సీఎం చంద్రబాబు
- ధైర్యంగా ఉండాలని.. ప్రభుత్వం అన్ని చూసుకుంటుందని బాధితులకు సీఎం భరోసా..
- జిల్లా అధికారులు, మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమీక్ష..



అనకాపల్లి, మహానాడ
అచ్యుతాపురం సెజ్‌లో ఎసెన్షియా ఫార్మా ప్రమాద ఘటనాస్థలిని సీఎం చంద్రబాబు నాయుడు గురువారం పరిశీలించారు. ధైర్యంగా ఉండాలని.. ప్రభుత్వం అన్ని చూసుకుంటుందని బాధితులకు సీఎం భరోసా ఇచ్చారు. అనంతరం మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఏమన్నారంటే.. ఒక బాధాకరమైన సంఘటన. చాలా బాధేస్తోంది నిన్నటి నుంచి కూడా నేను చూశాను. ఇది ఒక కంపెనీ సరైన నిర్ణయాలు తీసుకోకపోతే ఏం జరుగుతుందో ఇదొక ఉదాహరణ. అదేమాదిరిగా మిగతా.. 10లో



2లో

## బెంగపడొద్దు... అండగా ఉంటాం..

- అచ్యుతాపురం సెజ్ బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శ..
- విశాఖలోని మెడికవర్ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన సీఎం
- ఫార్మా ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్న చంద్రబాబు..
- ధైర్యంగా ఉండాలని.. ప్రభుత్వం ఉందని బాధితులకు సీఎం భరోసా..
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన
- ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం
- తీవ్ర గాయాలైన వారికి రూ.50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన సీఎం



2లో

## అస్వస్థతకు గురైన చిన్నారులను పరామర్శించిన చంద్రబాబు



08

తమ్మినేనికి నకిలీ డిగ్రీ తలనొప్పి



09

జనాదరణలో బాబుకు నాలుగో స్థానం



03

ప్రమాదం వెనుక యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యం



09

మహిళా జర్నలిస్టులపై దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన కేటీఆర్

### తమ్ముళ్లు దందాలు చేసుకోవచ్చు..

## సెబీ చైర్‌పర్సన్ ఆదాని సంస్థలో షేర్స్ కొనుక్కోవద్దా?

- రాహుల్ గాంధీకి భార్య ఉందని, పిల్లలు ఉన్నారని ఫొటోలతో సహా వార్త రాశారు
- ఆ ఫోటోలో ఉంది రాహుల్ గాంధీ సతీమణా కాదా?
- బ్లిట్జ్ మ్యాగజైన్ లో వచ్చిన వార్తపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు?
- అదానీని రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టాలని రేవంత్ రెడ్డి ఎందుకు ఆహ్వానించినట్టు?
- భా.జ.పా. మీడియా సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు

హైదరాబాద్, మహానాడు:
తమ వ్యాపార ప్రయోజనాల కోసం ఉద్దేశ పూర్వకంగా కుట్రపూరితంగా ఇన్వెస్టర్లను, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు హిండెన్ బర్గ్ రాసిన వార్తలపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కలిసి చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నాం. తన తమ్ముళ్లు దందాలు చేస్కోవచ్చు కాని సెబి చైర్‌పర్సన్ ఆదాని సంస్థలో షేర్స్ కొనుక్కోవద్దా..? రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. మిగతా.. 2లో






## దుష్టచతుష్టయం దేశాన్ని దోచుకుంటోంది

- సెబీ చైర్ పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలి
- జరిగిన కుంభకోణంపై ఈడీ విచారణ చేపట్టాలి
- దేశానికి బీజేపీ ముప్పుగా మారింది
- కుంభకోణంపై బీఆరెస్ నేతలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడంలేదు?
- వాళ్లు విలీనమైతరో మలినమైతరో మాకు సంబంధం లేదు
- బీజేపీని కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడంలేదు?
- జేపీసీపై బీఆరెస్ విధానం స్పష్టం చేయాలి
- రాజీవ్ విగ్రహంపై చేయి వేస్తే వీపు చింతపండే
- ఈడీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:
అదానీ కుంభకోణంపై చట్ట సభల్లో సమాధానం ఇవ్వకుండా మోదీ పారిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు ప్రధానులు చేసిన అప్పు రూ.55వేల కోట్లు. పదకొండేళ్లలో ప్రధాని మోదీ చేసిన అప్పు లక్షా 15వేల కోట్లు. 16 మంది మిగతా.. 2లో



## వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నాం

- ముస్లిం మైనారిటీలతో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టీకరణ

తాడేపల్లి,మహానాడు:
'ముస్లిం మైనారిటీల సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ప్రత్యేక దృష్టి పెట్టింది. వారి సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశాం. మిగతా.. 2లో

## కంపెనీల్లో సేఫ్టీ ఆడిట్ జరగాలి

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



అమరావతి, మహానాడు:
అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కంపెనీల్లో సేఫ్టీ ఆడిట్ చేయమని తాను ముందు నుంచి చెబుతున్నానని, అయితే కంపెనీలు వెనక్కు వెళతాయోనని ఆందోళన చెందుతున్నారన్నారు. కంపెనీ భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని అర్థమవుతుందన్నారు. మిగతా.. 2లో





# బెంగపడొద్దు... అండగా ఉంటాం..

**విశాఖపట్నం, మహానాడు:** అచ్యుతాపురం సెజ్ బాధితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం పరామర్శించారు. మీరు అధైర్యపడొద్దని ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇంకా... ఆయన మీడియాతో మాట్లాడుతూ నిన్న ఫార్మాసిటీలో జరిగింది ఒక దురదృష్టకరమైన సంఘటన. దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నా, బాధపడుతున్నా. ఈ సంఘటన నాకు చాలా బాధేసింది. మనసును కూడా కలచివేసింది. ఈ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది.



గడిచిన ప్రభుత్వం వ్యవస్థలను సర్వనాశనం చేశారు. అవన్నీ బాగుచేసే కార్యక్రమంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధేస్తోంది. ఈ సంఘటన వల్ల 17 మంది చనిపోయారు. 36 మంది గాయపడ్డారు. వీరిలో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. 26 మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి తెలుసుకున్నాను. ప్రమాదంలో గాయపడిన అందరినీ కలిసి వారితో మాట్లాడాను. వారితో ఒకటే చెప్పాను.. ధైర్యంగా ఉండాలని బాధితులకు భరోసా ఇచ్చాం. ఎన్నిరోజులైనా పర్వాలేదు ప్రభుత్వం అన్నీ చూసుకుంటుందని చెప్పాం. వీరిలో ఒకరికి 57 శాతం కాలిన గాయాలయ్యాయి. అతనితో కూడా మాట్లాడాను చాలా ధైర్యంగా ఉన్నాడు. మరొకరికి 24 శాతం, ఇంకొకరికి 12 శాతం, మరొకరికి 10 శాతం కాలిన గాయాలయ్యాయి.

ఒకరు ప్రమాదం జరిగిన షాక్ లో ఉన్నారు. ఆయన కూడా ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నారు. బాగానే ఉన్నారు. డాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం.. ఎట్టిపరిస్థితుల్లో వైద్యం విషయంలో రాజీపడొద్దని చెప్పాం. అన్నివిధాల మానిటరింగ్ చేస్తున్నాం. ఏదేమైనా ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. చనిపోయిన వారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇస్తున్నాం. అదేవిధంగా తీవ్రంగా గాయపడినవారికి రూ.50 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ.25 లక్షలు ఇస్తున్నాం.

ఏమాత్రం కూడా ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా అన్నివిధాల ఆదుకునే బాధ్యతను మేం తీసుకుంటాం. విశాఖపట్నం నాకు మనస్సుకు దగ్గరైన సిటీ. హుదూద్ సమయంలో మేం ఏవిధంగా చేశామో అందరూ చూశారు. ఇలాంటి సిటీ విషయంలో సేఫ్టీ మెజర్స్ అంతా ప్రక్షాళన చేయాలి. భవిష్యత్‌లో ఎలాంటి సంఘటన జరగకూడదని ఆలోచించే సమయంలో ఒక దురదృష్టకరమైన సంఘటన,





బాధాకరమైన సంఘటన జరిగింది. దీన్ని ఇదే చివరిది కావాలని నేను కోరుకుంటున్నా. బాధితులను చూశాక, వారి ధైర్యం చూశాక వెంటనే కోలుకుంటారనే ఆశాభావం నాకు కలిగింది. మీడియా కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజలకు, కుటుంబసభ్యులకు అండగా ఉన్నామనే ధైర్యం కలిగించాలి. మళ్లీ వారిని మామూలు వ్యక్తులుగా తయారు చేయాలి. మేనేజ్‌మెంట్‌లో ఏమైనా అవకతవకలు జరిగి ఉంటే వారిపై చర్యలు తీసుకుంటాం.

## వారి ధైర్యమే.. ఆయన!

(మొదటిపేజీ తరువాయి..)

పరుగులుపెట్టిస్తారు. స్వయంగా పర్యవేక్షించడమే కాకుండా నేరుగా అక్కడికి వెళతారు. కాబట్టే వెంట వెంటనే సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన మొదలై ప్రాణాలు నిలబెట్టడం నుండి సరైన వైద్యం అందడం వరకు అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తుంది యావత్తు యంత్రాంగం.

తుపాను అయినా... మానవ తప్పిద ప్రమాదం అయినా.. ఏ మాత్రం అలక్ష్యం చేయని మానవత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సొంతం. దశాబ్దాలుగా అదే ఆయన అలవాటు. ఆయన ఏ విషయంలోనూ అశ్రద్ధ చేయడురు కాబట్టే.. పార్టీలు, సంఘాలు ఎవరు అక్కడికి వచ్చినా.. అంక్షలు గట్రా పెట్టరు. వేలెత్తి చూపేలా చెయ్యరు.

ఎవరూ అడగక ముందే ఆయన నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తారు. నేరుగా వాస్తవాలు తెలు సుకొని, బాధితుల మాటలు విని, వారికి ధైర్యమై నిలబడతారు.

## కంపెనీల్లో సేఫ్టీ ఆడిట్ జరగాలి

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్రంలో పరిశ్రలన్నింటినీ తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్న పవన్ కల్యాణ్, ఇందుకు కంపెనీల యాజమాన్యం కూడా సమహకరించాలన్నారు. భద్రతా ప్రమాణాలను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కాలుష్య నివారణ తనిఖీలకు కంపెనీలు ముందుకు రావాలన్నారు. నెలాఖరులా విశాఖకు వెళతానని, కాలుష్య నివారణ, సేఫ్టీ ఆడిట్ పై దృష్టి పెడతానని తెలిపారు. మూడు నెలల్లో దీనిపై కార్యాచరణను ప్రకటిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.






## అస్వస్థతకు గురైన చిన్నారులను పరామర్శించిన చంద్రబాబు

**విశాఖ,మహానాడు:** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. గురువారం విశాఖ పర్యటనలో భాగంగా కేజీహెచ్ కు వచ్చిన ఆయన చిన్నపిల్లల వార్డును సందర్శించారు. ఇటీవల జరిగిన ఘటనలో అస్వస్థతకు గురైన చిన్నారులను ఒక్కొక్కరిని పలకరించారు.

ఒక్కో బెడ్ వద్దకు వెళ్లి ప్రతీ చిన్నారితో ప్రత్యేకంగా మాటాడారు. మరేం భయం లేదని.. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఈ క్రమంలో బాధిత చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులతో మాట్లాడి వారిలో ధైర్యం నింపారు. భయపడాల్సిన పరిస్థితి లేదని, పూర్తిగా కోలుకునే వరకు అన్ని రకాలుగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

చిన్నారులకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకుసూచించారు. ఆయన వెంట స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, సీపీ తదితరులు ఉన్నారు.







జనం గుండె చప్పుడు
మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 23, ఆగస్టు 2024

## దుష్టచతుష్టయం దేశాన్ని దోచుకుంటోంది

(మొదటిపేజీ తరువాయి..)

ప్రధానులు చేసిన అప్పు కంటే మోదీ రెండింతలు అప్పులు చేశారు.

దేశంలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చిన ఘనత పండిట్ జవహర్ లాల్ నెహ్రూది.బ్యాంకుల జాతీయకరణతో ఇందిరమ్మ పేదలకు బ్యాంకులను అందుబాటులోకి తెచ్చారు. సాహసోపేత నిర్ణయంతో పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మది.దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ .స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ప్రవేశ పెట్టిన మహానేత రాజీవ్ గాంధీ.

హమ్ దో.. హమారే దో అన్నట్లు మోదీ అమిత్ షా వ్యవహారం ఉంది. ప్రపంచాన్ని దోచుకునేలా ఆ ఇద్దరి వ్యవహార శైలి ఉంది. దుష్టచతుష్టయం దేశాన్ని దోచు కుంటోంది. సెబీ చైర్ పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలి.. లేకపోతే కేంద్రమే ఆమెను తొలగించాలి. జరిగిన కుంభ కోణంపై ఈడీ విచారణ చేపట్టాలి.

ఎంత గొప్ప స్థానంలో ఉన్నా పార్టీ పిలుపునిస్తే పాటిం చాల్సిందే. అందుకే నేను ముఖ్యమంత్రినైనా ఒక కార్యకర్తగా నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చా. దేశానికి బీజేపీ ముప్పుగా మారింది.. ఈ ముప్పును తొలగించాల్సిన బాధ్యత ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తపై ఉంది. కుంభకోణంపై బీఆరెస్ నేతలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడంలేదు? వాళ్లు విలీనమైతరో మలినమైతరో మాకు సంబంధం లేదు. బీజేపీని కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడంలేదు? ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఈ దోపిడీ పై ఎందుకు మాట్లాడటంలేదు?

దేశ సంపదను దోచుకుంటున్న బీజేపీకి బీఆరెస్ అను కూలం అనడానికి ఇది నిదర్శనం. జేపీసీపై బీఆరెస్ విధానం స్పష్టం చేయాలి.రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని బీఆరెస్ నేతలు మాట్లాడుతున్నారు.మీ తాత ముత్తాతలు దిగొచ్చినా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏం చేయలేరు.రాజీవ్ విగ్రహంపై చేయి వేస్తే వీపు చింతపండే.ఎవడు తొలగిస్తాడో రావాలి.. తారీఖు చెప్పాలి. పదేళ్ల తరువాత ఈ సన్నాసులకు



తెలంగాణ తల్లి గుర్తొచ్చింది.కనిపించే తెలంగాణ తల్లి సోనియమ్మ. ఆమె జన్మదినం డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం.

మేం తెలంగాణ తల్లికి నిజమైన వారసులమని నిరూ పించుకుంటాం.రైతు రుణమాఫీపై బీఆరెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ సన్నాసులను నమ్ముకుని రైతులు రోడ్డెక్కొద్దు.ఈ ప్రభుత్వం ఉన్నదే మీ కోసం.. మీ సమస్యలను పరిష్కారం కోసం. పదేళ్లు మిమ్మల్ని దోచుకు తిన్న ఈ బీఆరెస్ దోపిడీ దొంగలను నమ్మొద్దు. పదేళ్లలో వాళ్లు ఇచ్చింది ఎంత... పది నెలల్లో మేం ఇచ్చింది ఎంత చర్చకు సిద్ధం. రాజీనామా చేయాల్సి వస్తుందని హరీష్ డ్రామాలు చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆరెస్ కు 39లో 9 కూడా మిగలవు.

## వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి..)

ంముస్లిం మైనారిటీలకు సంబంధించిన ప్రతి అంశంపై మా పార్టీ తొలి నుంచి అండగా నిల్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పకుండా మీ వెంట నడుస్తుంది. వక్ఫ్ బిల్లుపై మీరు ప్రస్తావిస్తున్న అన్ని అంశాలను మా పార్టీ ఎంపీలు పార్లమెంటులో లేవనెత్తుతారు. ఇంకా పార్లమెంటు సంయుక్త కమిటీ (జేపీసీ)లో సభ్యుడిగా ఉన్న మా ఎంపీ విజయ సాయిరెడ్డి కూడా ఈ విషయంలో చొరవ తీసుకుని, మీ అన్ని అభ్యంతరాలను పార్లమెంటు దృష్టికి తీసుకెళ్తారు’.

మరోవైపు ముస్లిం సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. వక్ఫ్ భూముల్లో దాదాపు 70 శాతానికి పైగా కబ్జాలో ఉన్నాయని, కొత్తగా ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో రూపొం దించిన నిబంధనల ద్వారా తమ (వక్ఫ్) భూములు తమకు దక్కకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. కొత్త వక్ఫ్ బిల్లును మొత్తం వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉందన్న వారు, ఆ బిల్లును వైయస్సార్‌సీపీ వ్యతిరేకించడంపై హర్షం వ్యక్తం చేశారు. బిల్లును వైయస్సార్‌సీపీ వ్యతిరేకించడం వల్లనే,



కేంద్రం దాన్ని జేపీసీకి పంపిందని వారు గుర్తు చేశారు.

కాగా,వక్ఫ్ భూముల పరిరక్షణకు వైయస్ జగన్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని కర్నూలు మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ వెల్లడించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడంతో పాటు, ఆ భూముల వివరాలన్నీ ఆన్‌లైన్ ఒక గొప్ప పరిణామం అన్న ఆయన, ముస్లింలకు జగన్‌చేసిన మేలు, దేశ చరిత్రలో ఏ ఒక్కరూ ఇప్పటి వరకు చేయలేదని స్పష్టం చేశారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా దేశంలోనే తొలిసారిగా జీఓ నెం:60 జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

### తమ్ముళ్లు దందాలు చేసుకోవచ్చు..

## సెబీ చైర్‌పర్సన్ ఆదాని సంస్థలో షేర్స్ కొనుక్కోవద్దా?

(మొదటిపేజీ తరువాయి..)

భారత స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) షేర్స్ తీసుకోవడంపై అభ్యంతరం ఎందుకు? హిండెన్ బర్గ్ సంస్థ రాసిన వార్తలపై సుప్రీంకోర్టు విచారణ జరిపి తీర్పునిచ్చింది. హిండెన్ బర్గ్ ఆరోపణలను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి హిండెన్ బర్గ్ రాసిన వార్తల్లో వాస్తవికత లేదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. దేశంలో సెబీమీద, ఆదానీ మీద, సుప్రీంకోర్టు మీద, భారత ప్రజాస్వామ్యం మీద రాహుల్ గాంధీకి నమ్మకం లేదు. కాని, హిండెన్ బర్గ్ రాసే వార్తలను మాత్రం నమ్ముతారు.

విదేశీ జర్నలిస్టులు రాసే వార్తలే నిజమంటూ రాహుల్ భావిస్తున్నారు. ఎన్నికల్లో చావుదెబ్బ తిని అహంకారపూరితంగా దేశంలోని వ్యవస్థల మీద దాడిని రాహుల్ గాంధీ కొనసాగించాలనుకుంటున్నారు. మరి, బ్లిట్జ్ మ్యాగజైన్ లో వచ్చిన వార్తపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు? రాహుల్ తోడుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. అదానీని రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టాలని రేవంత్ రెడ్డి ఎందుకు ఆహ్వానించినట్టు? గతంలో తన వ్యాపారాన్ని విస్తరించాలని రాజీవ్ గాంధీ తనను కోరారని అదానీ చెప్పారు. వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకునేలా ఢిల్లీకి ఆహ్వానించారు.

హిండెన్ బర్గ్ ను అడ్డం పెట్టుకొని ఏం చేద్దామని అనుకుంటున్నారు. హిండెన్ బర్గ్ కు ఉన్న క్రెడిబిలిటీ ఏంటో రాహుల్ చెప్పాలి. దేశ ప్రజాస్వామ్యంపై దాడి చేయాలని కుట్ర చేస్తున్నవారికి కాంగ్రెస్ నాయకులు భజన చేస్తున్నారు. జార్జ్ సోరెస్ లాంటి వారు వ్యాపార సామ్రాజ్యంలో అడ్డగోలుగా సంపాదించేందుకునేందుకు తప్పుడు వార్తలు రాస్తే.. రాహుల్ గాంధీ లాంటి వారు ధర్నాలు చేస్తున్నారు. సెబీ హిండెన్ బర్గ్ కు నోటీసులు జారీ చేస్తే సమాధానం ఎందుకు చెప్పలేకపోయారు..?

రాహుల్ గాంధీ వంటి వారు సెబీని నమ్మరు, అదానీపై నమ్మకం లేదు. కానీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు అదానీతో కలిసి వ్యాపారాలు చేస్తారు. విదేశాల్లో అదానీతో కలిసి తిరుగుతూ, వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు. మళ్లీ భారత్ కు వచ్చిన తర్వాత అదానీపై ఆరోపణలు గుప్పిస్తారు.

సెబీ అధ్యక్షురాలు మాధవి బుచ్ ఆమె భర్త ధవళ్ బుచ్ కు ఆదానీ కంపెనీలో షేర్లు ఉన్నాయని ఆరోపణలు చేస్తూ గొడవలు సృష్టించాలనుకోవడమే రాహుల్ గాంధీ ఉద్దేశం. రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులు భారత షేర్ మార్కెట్ ను దెబ్బ తీయాలని అనుకుంటున్నారా.. భారత ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయాలనుకుంటున్నారా..? హిండెన్ బర్గ్ సంస్థ, జార్జ్ సోరెస్ కలిసి చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నాం.

రాహుల్ గాంధీ బ్రిటిష్ పౌరుడిని చెప్తూ వివరాలతో సహా కోర్టులో సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారు. రాహుల్ బ్రిటన్ లో కంపెనీని స్థాపించారని, ఆయన బ్రిటన్ పౌరుడని వివరాలు సమర్పించారు. దీంతో సిటిజన్ షిప్ తీసేస్తారేమోననే ఉద్దేశంతో రాహుల్ తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

బ్లిట్జ్ లో రాహుల్ గాంధీ కి భార్య ఉందని, పిల్లలు ఉన్నారని ఫోటోలతో సహా వార్త రాశారు.. మరి, బ్లిట్జ్ లో వచ్చిన వార్తను ఎందుకు నమ్మడం లేదు..? బ్లిట్జ్ లో వచ్చిన వార్తకు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. ఆ ఫోటో లో ఉంది రాహుల్ గాంధీ సతీమణా కాదా..? దాని నుండి డైవర్ట్ చేయడానికే హిండెన్ బర్గ్ చేస్తున్న కుట్రలకు అనుబంధంగా రాహుల్ ఇదంతా చేస్తున్నారు. బ్లిట్జ్ లో వచ్చిన వార్తపై విచారణ జరిపించమని రాహుల్ గాంధీకి అడిగే దమ్ము ఉందా..? బ్లిట్జ్ రాసిన వార్తలపై సిట్ వేసి విచారణ జరిపించే ధైర్యముందా రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.

షేర్స్ కొని, అమ్ముకునే బ్రోకర్ రాసిన వార్తతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు గొడవలు సృష్టించాలనుకోవడం సిగ్గుచేటు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో బ్లిట్జ్ పేపర్ పై సీబీఐ విచారణ జరపాలని ముఖ్యమంత్రులతో లేఖలు రాయించగలరా?అదానీ-హిండెన్ బర్గ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాహుల్ గాంధీ ఇప్పటికైనా గౌరవించాలి. లేదంటే రానున్న రోజుల్లో జవాబుదారీగా నిలబడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 23, ఆగస్టు 2024

# సరైనోడు..

(వి.ఎల్.ప్రసాద్)




కనిపించని నాలుగో సింహాల శాఖల్లో ఇలా సరైనవారు దొరికితే.. నిత్య భరతమే.. అక్రమార్కుల గగ్గోలే.

ఎన్ని దశాబ్దాలు పడుతుందో పోలీసు శాఖ, అవినీతి నిరోధక శాఖ, సీఐడి శాఖలు ప్రక్షాళన కావడానికి అని భావించారు ఆంధ్రాలో. మొదట అక్కడ ప్రక్షాళన జరిగితేనే కదా శాంతిభద్రతలు దారికి రావాలన్నా.. అక్రమార్కులలో భయం పుట్టాలన్నా అని నిరాశతో అంతా పెదవి విరిచిన వారే.

అలాంటి పరిస్థితులలో రాష్ట్ర డిజిపిగా ద్వారకా తిరుమల రావు వచ్చారు. గతంలో ఆక్టోపస్, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ విభాగాల్లో ఐజీగా, ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా, రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలలో నిక్కచ్చిగా వ్యవహరించే సమర్థ అధికారిగా పోలీసు శాఖలో గుర్తింపు ఉంది ఆయనకు. ఆయన ఎంత నిక్కచ్చిగా వ్యవహరిస్తే వైకాపా హయాంలో ఆయన్ను ఎర్రబస్సు ఆర్టీసీ విభాగానికి బదిలీచేసి వుంటారో ఊహించుకోండి.

**తాజాగా డిజిపిగా వస్తూనే స్వీయ శాఖ ప్రక్షాళన మొదలెట్టారు.**

అరాచక యువ ఆఫీషర్ నుండి దృష్టి సారించారు. బైక్ ర్యాలీలో పాల్గొన్నందుకు ఒక యువకుడిని కర్రలతో చితక బాదారు. అది మామూలే.. కానీ ఏఎస్పీగా స్వయంగా రిషాంత్ రెడ్డి ఆ పని చెయ్యడం ఆశ్చర్యం కదా. తుపాకీ ముఖం మీద పెట్టి చంపుతానంటూ బూతులు తిట్టి, మేడపై నుంచి కిందికి, పైకి పరుగులు పెట్టించాడు. ఆ సమయంలో పడిపోయి అతని కాలు పూర్తిగా దెబ్బతిన్నది. ఆస్పత్రికి తరలించకుండా పిల్లల ఆసుపత్రికి పంపారు. అక్కడ చికిత్స చేయకపోవడంతో వాళ్లు మరో ఆసుపత్రికి తరలించారు.

ఆ తరువాత అతని కాళ్లు రెండూ దెబ్బ తిన్నాయి. ఈ విషయంలో రిశాంత్ రెడ్డిపై కేసు పెట్టినా చర్యలు లేవు. కోర్టులో కేసు వేసినా.. ఎఫ్ఐఆర్ కూడా కట్టలేదు. తర్వాత మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తే పోలీసు శాఖ నుంచి రెండు లక్షలు పరిహారం ఇప్పించారు సంతోష్ అనే బాధితుడికి. తరువాత ఎస్పీగా రిషాంత్ రెడ్డి చిత్తూరుకు రాంగానే.. కుప్పం, పుంగనూరులలో చేయించిన విధ్వంసంతో ఢిల్లీ స్థాయిలో ఆయన పేరు మారుమోగిపోయింది అంటే చూసుకోండి ఎంత రెచ్చిపోయాడో.

వందలాది మంది మీద 307 కేసులు, అట్రాసిటీ కేసులు. ఇలాంటి రిషాంత్ రెడ్డి నుండి ఎంపీనే కస్టడీలో కుళ్లబొడిచిన అరాచకాలకు, కక్ష సాధింపులకు పేరుమోసిన సీఐడీ చీఫ్ పివి సునీల్ కుమార్ వరకు, మరో వైపు పిఎస్సార్ ఆంజనేయులు నుండి క్రాంతి రాణా టాటా వరకు బాధితులుగా న్యాయం కోసం వెళితే కేసులు నమోదు చెయ్యక పోగా తమమీదే కేసులు పెడతారు అనే భయం గుప్పిట్లోకి వెళ్లిపోయింది రాష్ట్రం.

అలాంటి వారు ఏకంగా 16 మంది, పైగా స్వయంగా ఎస్పీస్థాయి అధికారులే ఎక్కువగా.. ప్రజల మీదే పగబట్టినట్లుగా, నాలోగో సింహం అని చెప్పుకొనే పోలీసు వ్యవస్థకే కళంకంలా తయారయ్యారు. తాను వెనుకబడిన బోయకులం నుండి వచ్చిన ఆఫీసర్ అనే భయం లేదు తిరుమల రావులో. అంతే నిక్కచ్చిగా.. క్యాన్సర్ గడ్డను పెకలించినట్లుగా.. ప్రక్కనబెట్టి హెడ్ క్వార్టర్స్‌కి రిపోర్ట్ చెయ్యమన్నారు. అక్కడ కూడా పొద్దున వెళ్లి సంతకం చేసి కూర్చోకుండా నామోషీగా తోక జాడించిన ఆఫీషర్లకు ఏకంగా మెమో ఇచ్చాడు. సింహస్వప్నంలా మారాడు స్వీయ పోలీసు శాఖకే. చరిత్రలో ఇదే మొదటిసారి. ఇది చివరిసారి అవ్వాలని ఆ శాఖ మారుతుంది అని ఆశిద్దాం.

హరీశ్ కుమార్ గప్తా జమ్మూ అండ్ కాశ్మీర్ కు చెందిన వ్యక్తి. 90 దశకంలో నక్సల్స్ జిల్లాల్లో పనిచేసి వచ్చారు. వైకాపా హయాంలో.. 2022లో ఎస్ఎల్పీఆర్‌బి చైర్మన్ బాధ్యతలు చేపట్టిన ఆయన కొద్ది నెలలకే.. రైల్వేలో అడిషనల్ డీజీపీగా వెళ్లారంటే మనం అర్థం చేసుకోవచ్చు, ఆయన కూడా ఎంత కచ్చితంగా వుంటారో. ఎన్నికల సమయంలో ఇసి డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా ని నియమించడం మనకు తెలిసిందే. తాజాగా ఆయన సీఐడి చీఫ్‌గా నియమించబడ్డారు. గతంలో ఆయన విజిలన్స్ విభాగంలో పనిచేసిన అనుభవంతో.. అగ్రిగోల్డ్ భూములు ఎలా చేతులు మారాయి, సర్వే నంబర్లు ఎలా మార్చారు, రెవెన్యూ.. రిజిస్ట్రేషన్ శాఖలో ఏ ఏ అధికారి జోగి రమేశ్‌కు సహకరించి సీఐడీ అధీనంలో వున్న భూములు అమ్మేశారో.. చాలా లోతుగా వెళ్లారు. అరెస్టుల పర్వం మొదలైంది. రాజకీయ అక్రమార్కుల నుండి ప్రభుత్వ ఉద్యోగులలోని అక్రమార్కుల వరకు అదిరి పడ్డారు.

ఓ వైపు స్వీయ శాఖల్లో ప్రక్షాళన, పరివర్తన తెచ్చేలా హడలెత్తిస్తూనే.. మరో వైపు ఒక్కో అక్రమాల గుట్టును సాక్ష్యాలతో సహా పెకలించి న్యాయస్థానాల్లో నిలబెట్టే వైపు వేగంగా అడుగులు వేస్తున్నారు. ఎన్నేళ్లకు ధర్మం, న్యాయం వైపు దృష్టిసారించింది మన పోలీసు శాఖ అనే చర్చ సామాన్య జనాలు చర్చించుకొంటున్నారు.

# చిరంజీవికి తమ్ముడు పవన్ పుట్టినరోజు శుభాకాంక్షలు



విజయవాడ, మహానాడు:

అన్నయ్య.. నా దృష్టిలో ఆపద్బాంధవుడు.. ఆపత్కాలంలో ఉన్న ఎందరికో ఆయన సాయం చేశారు. అనారోగ్యం బారినపడిన వారికి ప్రాణదానం చేసిన సందర్భాలు అనేకం. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనసేనకు రూ.5 కోట్లు విరాళమిచ్చారు. విజయం అందుకోవాలని మా ఇలవేల్పు ఆంజనేయుని సాక్షిగా ఆశీర్వదించారు. అన్న ఇచ్చిన నైతిక బలం, మద్దతు అఖండ విజయాన్ని చేకూర్చాయి. తల్లి లాంటి మా వదినమ్మతో ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా... అని అన్నయ్యకు తమ్ముడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఒకవైపు ప్రకటనలు.. మరోవైపు దాడులు

- అదే చంద్రబాబు అనైతిక పరిపాలన
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

తాడేపల్లి,మహానాడు:

రాష్ట్రంలో శాంతి భద్రతలపై ఒకవైపు ప్రకటనలు చేస్తూనే, మరోవైపు యథేచ్ఛగా దాడులు చేయిస్తున్నారని, అదే చంద్రబాబు అనైతిక పరిపాలన అని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్న ఆయన, సీఎం ప్రోద్భలంతోనే ఆ దాడులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లో ఎండగట్టాలన్న వైయస్ జగన్, వారి దమననీతిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.



పార్టీ లీగల్‌సెల్ సమావేశంలో వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..: ఇంతకు మందు ఎప్పుడూ ఇలా జరగలేదు. మనం అధికారంలో ఉన్నప్పుడు ఏరోజు ఇలాంటివి ప్రోత్సహించలేదు. ఏ స్థాయిలో ఈరోజు శాంతి భద్రతలు దిగజారిన పరిస్థితులు కనిపిస్తున్నాయంటే.. పైన ఉన్నవారు రెడ్‌బుక్ పెట్టుకుంటారు. అందులో మంచి చేసిన వారి పేర్లు రాసి, వారికి మంచి చేసే కార్యక్రమం జరుగుతుందా? అంటే అది కాదు. ఎవరిని తొక్కాలి. ఎవరిని నాశనం చేయాలి. ఎవరి ఆస్తులను ధ్వంసం చేయాలి. ఎవరి మీద కేసులు పెట్టాలి అనే అంశాల మీద రెడ్‌బుక్ తయారు చేసుకుని, పైస్థాయిలో ఉన్న వారు రెడ్‌బుక్ పేరుతో అరాచకాలు సృష్టిస్తూ, దొంగ కేసులు పెడుతూ, ఎలా ఇరికించాలి అని చెప్పి, ఆరాపడుతూ పైస్థాయిలో విధ్వంసాలు చేస్తుంటే, కిందిస్థాయిలోకి వచ్చే సరికి ఎవరి స్థాయిలో వారు రెడ్‌బుక్‌లు తెరవడం మొదలు పెట్టారు.

నియోజకవర్గస్థాయిలో వారు, మండల స్థాయిలో ఇంకొకరు, గ్రామస్థాయిలో ఇంకొకరు కూడా రెడ్‌బుక్‌లు



ఓపెన్ చేసి, విధ్వంసాలకు పాల్పడుతున్నారు.

ప్రతిదీ డిజిటలైజ్ అయినప్పుడు, హార్డ్‌డిస్క్‌లు, సర్వర్‌లో ఉంటాయి కదా?. అలాంటప్పుడు పేపర్లు కాల్చేయాలని ఎవరనుకుంటారు?. ఒకవేళ ఎవరైనా ఆ పని చేయాలనుకుంటే, రెండు నెలల తరవాత, ఈ ప్రభుత్వంలో వారు బాగా ఉన్నప్పుడు, పైగా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుపుతున్నప్పుడు బుద్ధి ఉన్నవాడు ఎవరైనా చేస్తారా?.అంటే ప్రతిదీ వీళ్లే. ఏదో చేస్తారు. మళ్లీ దొంగకేసు మన వాళ్ల మీద పెడతారు. పక్కవాళ్లకు అంటించే కార్యక్రమం చేస్తున్నారు.

లా అండ్ ఆర్డర్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు. అటువైపు ఉన్న వాడు మన వాడు కాదు అనుకుంటే చాలు, మీరు పోయి ఏదైనా చేసేయండి. పోలీసులు మీకు తోడుగా ఉంటారు. పోలీసులు వాళ్ల మీదనే కేసులు పెడతారు. మీకు అన్నివిధాలుగా రక్షణ ఇస్తారు అని చెప్పి, సాక్షాత్తూ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తులు అభయహస్తం ఇస్తున్నారు.

తాడిపత్రిలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన పెద్దారెడ్డి అక్కడ అడుగు పెట్టాలంటే భయం. ఆయన తాడిపత్రిలోని ఆయన ఇంటికి వస్తే ఆయనపై దాడి. పార్టీ కార్యకర్త మురళి ఇంటిపై దాడి. రాళ్లతో కొట్టారు.అంటే ఒకవైపు భయాందోళన ఆయనే క్రియేట్ చేస్తున్నారు

ఇలాంటి పరిస్థితుల్లో మీ (లాయర్ల) అవసరం చాలా ఉంది. ఎందుకంటే, ఈరోజు ఏదైనా విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకు పోవాలంటే.. ఎక్కడో దానికి చొరవ అవసరం. అలా ఎవరో ఒకరు చొరవ చూపకపోతే, కోర్టులు కూడా వినే పరిస్థితి ఉండదు. కేసులు పెట్టించడం దగ్గర నుంచి, అవి కోర్టుల వరకు వెళ్లడం, వాటిపై కోర్టులో వాదనలు వినిపించి, మన వారికి న్యాయం చేయడానికి అడుగులు వేస్తే తప్పు, మనం మన వాళ్లకు న్యాయం అందించని పరిస్థితి నెలకొంది. అందు కోసం ఒక పద్ధతి ప్రకారం అడుగులు వేద్దాం. లాయర్ల సంక్షేమం, అభివృద్ధి కేవలం వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే జరిగింది. రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేశాం. వారికి తోడుగా ఉన్నాం.

# ప్రమాదం వెనుక యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యం

- పైప్‌లైన్‌ను తరచూ చెక్ చేసే సిస్టం వెంటనే డెవలప్ చేసుకోవాలని నివేదిక ఇచ్చిన థర్డ్ పార్టీ
- నివేదిక అమలు చేయని కారణంగానే ఈ ప్రమాదం
- గతంలో ఎల్జీ పాలిమర్స్‌లో కూడా ఇదే నిర్లక్ష్యం
- ప్రమాదం వెనుక యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యమే
- థర్డ్ పార్టీ కీలక నివేదిక




అచ్యుతాపురం,మహానాడు:

సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ లైఫ్ సైన్సెస్ ప్రమాదంపై థర్డ్ పార్టీ కీలక నివేదికను వెలువరించింది. ఈ ప్రమాదం వెనుక యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యం ఉందని థర్డ్ పార్టీ పేర్కొంది. గత ఏడాది ఇచ్చిన నివేదికలోనే సంస్థలో లోపాలను థర్డ్ పార్టీ నివేదిక ఎత్తి చూపించింది. పైప్‌లైన్‌ను తరచూ తనిఖీ చేసే సిస్టమ్ వెంటనే ఫ్యాక్టరీలో ఏర్పాటు చేయాలని థర్డ్ పార్టీ నివేదిక గతంలోనే పేర్కొంది. అయినా ఫ్యాక్టరీ యాజమాన్యం పట్టించుకోలేదు. థర్డ్ పార్టీ నివేదికను అమలు చేయాలని కనీసం ఫ్యాక్టరీ యాజమాన్యానికి, ప్రభుత్వ అధికారులు చెప్పలేదని తెలుస్తోంది. పైప్ లైన్‌ను తరచూ చెక్ చేసే సిస్టం వెంటనే డెవలప్ చేసుకోవాలని థర్డ్ పార్టీ ఇచ్చిన నివేదికను అమలు చేయని కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది.

కనీసం ఆ నివేదికను అమలు చేయాలని కూడా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చెప్పలేదు. గతంలో ఎల్జీ పాలిమర్స్‌లో కూడా ఇదే నిర్లక్ష్యం తలెత్తింది. అదే అధికారిని తీసుకువచ్చి మళ్ళీ అచ్యుతాపురం సెజ్ ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వం నియమించింది. మొత్తానికి ప్రమాదం వెనుక యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యమే ఉందని థర్డ్‌పార్టీ నివేదికను బట్టి తెలుస్తోంది.

# మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను జగన్, బొత్స దోచుకున్నారు

- వందల కోట్లు ఎలా దోపిడీ చేయాలో ఐఏఎస్ అధికారులు నేర్పించారు
- పోలీసులు చర్యలు తీసుకోకపోతే కేసులు పెడతా
- 72 మార్టిగేజ్ రిలీజ్ చేయడం వలన రూ.65 కోట్లు కార్పొరేషన్‌కి నష్టం
- ఆనం వెంకటరమణారెడ్డికి దొరికిన ఆధారాలు డీఎస్పీకి దొరకలేదా?
- నెల్లూరు కార్పొరేషన్‌లో త్వరలో ఫైర్‌ఆక్సిడెంట్ జరిగే అవకాశం
- ఐఏఎస్ అధికారులు హరిత, వికాస్ మార్మత్, అసిస్టెంట్ కమిషనర్ చిన్నడు ప్రధాన కారణం
- ప్రభుత్వానికి డబ్బులు కట్టకుండా పనులు చేసుకోవడం కాకాణికి అలవాటు అయింది
- టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణా రెడ్డి



నెల్లూరు,మహానాడు:

ఏపీలోని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లని మాజీ సీఎం జగన్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ దోచుకున్నారని తెలుగుదేశం అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణా రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.

గురువారం టీడీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ.. వందల కోట్లు ఎలా దోపిడీ చేయాలో ఐఏఎస్ అధికారులు నేర్పించారని అన్నారు. మార్టిగేజ్ ముసుగులో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌ని దోపిడీ చేశారని విమర్శలు చేశారు.

డబ్బులు ఇస్తే కార్పొరేషన్‌లో ఏ తాకట్టు ఆస్తినైనా రిలీజ్ చేసేస్తారని ఆరోపించారు. 72 మార్టిగేజ్ రిలీజ్ చేయడం వలన రూ.65 కోట్లు కార్పొరేషన్‌కి నష్టం జరిగిందని చెప్పారు. ఇంకా వంద ఫైల్స్ ఉన్నాయని.. తాను డ్యాష్ బోర్డు ద్వారా తీసుకున్నానని తెలిపారు. కార్పొరేషన్‌లో అవినీతికి ప్రధాన కారణం ఐఏఎస్ అధికారులు హరిత, వికాస్ మార్మత్, అసిస్టెంట్ కమిషనర్ చిన్నడు ప్రధాన కారణమని ఆరోపణలు చేశారు. తప్పు చేసిన బిల్డర్ల మీద కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. కార్పొరేషన్ ఉద్యోగి కాకపోయినా మార్టిగేజ్ రిలీజ్ చేశారన్నారు. రోడ్డున పోయేవాళ్లు సంతకం పెడితే రిజిస్ట్రేషన్ చేశారని వివరించారు.

దోపిడీకి పాల్పడిన దోపిడీదారులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి నారాయణ చొరవ తీసుకోవాలని కోరారు. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

విచారణ అధికారి డీఎస్పీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆనం వెంకటరమణారెడ్డికి దొరికిన ఆధారాలు డీఎస్పీకి దొరకలేదా? అని ప్రశ్నించారు. నెల్లూరు కార్పొరేషన్‌లో త్వరలో ఫైర్ ఆక్సిడెంట్ జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. వెంటనే కలెక్టర్ తనిఖీలు చేపట్టకపోతే కీలక ఆధారాలు అగ్నికి ఆహుతి అయిపోతాయని చెప్పారు.

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంకా మంత్రిననే భ్రమలో నుంచి బయటకు రాలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. కాకాణి అనుమతులు లేకుండా తోడేరులో లే అవుట్ వేస్తే, అధికారులు చర్యలు తీసుకుంటే సోమిరెడ్డికి ఏం సంబంధమని నిలదీశారు. ప్రభుత్వానికి డబ్బులు కట్టకుండా పనులు చేసుకోవడం కాకాణికి అలవాటు అయిందని విమర్శించారు.

ప్రభుత్వానికి డబ్బులు రావడం కాకాణికి ఇష్టం లేదని చెప్పారు. కార్పొరేషన్ స్కామ్‌లో ఉన్న వైసీపీ నేతలు, ఐఏఎస్ అధికారులు, డీఎస్పీలని అరెస్ట్ చేయాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసులు చర్యలు తీసుకోకపోతే, తానే స్వయంగా కేసులు పెడ తానని ఆనం వెంకటరమణా రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

# జైలులో ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత

న్యూఢిల్లీ,మహానాడు:

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆమెకు ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్సను అందిస్తున్నారు.

గత కొన్ని రోజులుగా కవిత గైనిక్ సమస్య, వైరల్ ఫీవర్‌తో బాధ పడుతున్నట్టు తెలుస్తోంది.



# సర్కారు అనుమతిస్తే ఆయిల్‌పామ్ పరిశ్రమ విస్తరణ

- మంత్రి అచ్చెన్నతో గోద్రేజ్ ప్రతినిధులు

అమరావతి, మహానాడు:

రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రంలో ఆయిల్ పామ్ పరిశ్రమల విస్తరణకు, మరింత పెట్టుబడులు పెట్టడానికి, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని గోద్రేజ్ ప్రతినిధులు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని కోరారు. ఈ మేరకు వారు మంత్రిని గురువారం కలిశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి..

ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి తగిన అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు.



4
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 23, ఆగస్టు 2024

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చిరంజీవి-ఆనం కుటుంబం



తిరుమల,మహానాడు:
కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని ప్రముఖ హీరో చిరంజీవి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుటుంబ సమేతంగా కలిసి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఆలయ లాంచనాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కొండ్రెడ్డి రితేష్ కుమార్ రెడ్డి,ఆనం కైవల్యా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయటపడ్డది

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

జనగామ, మహానాడు:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజ స్వరూపం బయటపడ్డది... అసెంబ్లీ ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ అందరికీ చేస్తామని, రైతులు వెంటనే వెళ్లి రెండు లక్షల రుణం తెచ్చుకోండి.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మాఫీ చేస్తామని అన్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. జనగామ నియోజకవర్గంలో రైతు ధర్నాలో పాల్గొన్న మాట్లాడారు. డిసెంబర్ 9 నాడే రుణమాఫీ చేస్తామన్నాడు. ఏమైంది రుణమాఫీ అని అడిగితే పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉందని అన్నాడు. జనం నమ్మేటట్టు లేరని, జనగామకొచ్చి కొమర వెల్లి మల్లన్న మీద ఒట్టు పెట్టిండు. అన్ని దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టులోపు రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తామన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే నేను రాజీనామా చేస్తానని ప్రకటించాను. రుణమాఫీ చేయకపోతే నువ్వు రాజీనామా చేయాలని అడిగాను. రుణమాఫీ చేస్తానని చెప్పిండు కానీ రుణమాఫీ చేసిండా? రేవంత్ రెడ్డి ఖమ్మం సభలో పూర్తి రుణమాఫీ చేశానని ప్రకటించారు. రేవంత్ రెడ్డి.. ఏ ఊరికొస్తావో చెప్పు, ఏ మండలానికి వస్తావో చెప్పు.

ఎక్కడైనా 100% రుణమాఫీ అయిందా లేదా అని అడుగుదాం. అంత ఎందుకు రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి రుణమాఫీ కాలేదని అన్నారు. నిన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 49 లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉంది కానీ 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ఒప్పుకున్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రూ.7,000 కోట్ల రుణమాఫీ జరిగిందని బ్యాంకర్ల సమావేశంలో అన్నారు. ఎవరి మాట నమ్మాలో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ ముఖ్యమంత్రి రైతులనే కాదు, దేవుళ్లను కూడా మోసం చేసి, దైవ ద్రోహానికి పాల్పడ్డాడు. పాలకులు దైవ ద్రోహం చేస్తే, ప్రజల మీద, రాష్ట్రం మీద దేవుడు కోపానికి వస్తాడు అని, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి వెళ్లి, తెలంగాణ ప్రజలను కాపాడండి అని పూజలు చేశాం... రుణమాఫీ విషయంలో



దేవుడిపై ఒట్టు పెట్టి ప్రజలను మోసం చేశానని తప్పు ఒప్పుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాప పరిహారం చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భయపడే ప్రసక్తే లేదు. ఇది ఉద్యమాల గడ్డ. ఉద్యమాలు, పోరాటాలు మాకు కొత్త కాదు.

రైతులకు పూర్తి రుణమాఫీ చేసేదాకా ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటాం, రైతులకు అండగా నిలుస్తాం. కేసీఆర్ వ్యవసాయ స్థిరీకరణ చేశారు. 11 విడతల్లో 70 వేల కోట్లు రైతు బంధు ఇచ్చారు కేసీఆర్. రైతుని రాజుని చేసింది కేసీఆర్. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దారుణంగా మారింది. వరికి బోనస్ ఇస్తానని చెప్పి, ఇప్పుడు సన్నాలకు మాత్రమే అని చెప్పి రైతులను మోసం చేశారు. రైతులనే కాదు, అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రిది. జాబ్ క్యాలెండర్ తెస్తామని, రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీలో చర్చ పెట్టకుండా పారిపోయింది ప్రభుత్వం. 4000 పింఛన్ బోగస్, తులం బంగారం బోగస్, మహిళలకు 2500 బోగస్. ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది ఈ ప్రభుత్వం. బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా ప్రభుత్వం, పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యేపై దాడి చేసే ప్రయత్నం జరిగింది. మా కార్య కర్తలను ఎక్కడ ఇబ్బంది పెట్టినా, భవిష్యత్తులో మూల్యం చెల్లించకతప్పదు. పోలీస్ అధికారులు జాగ్రత్త.

తెలంగాణ ఉద్యమంలో కూడా ఇంతటి అణిచివేత చూడలేదు, కానీ రేవంత్ రెడ్డి సర్కార్ తీవ్ర అణిచివేతకు గురిచేస్తుందని ఆరోపించారు.

# నకిలీ జ్యోతిష్యుడు వేణుస్వామి బ్రాహ్మణుడు కాదు!

- మోసపోతే కేసులు పెట్టండి
- తెలంగాణ సర్కారూ చర్యలు తీసుకోవాలి
- ఏపీ బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ

అమరావతి, మహానాడు:
హైదరాబాద్‌లో నివసించే పరాశరం వేణు అనే నకిలీ జ్యోతిష్యుడు, యూట్యూబర్ బ్రాహ్మణుడు కాదని, బ్రాహ్మణ కులానికి అతనికి ఎటువంటి సంబంధం లేదని ఏపీ బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ వెల్లడించారు.

వివాదాల ఉచ్చులో చిక్కుకొన్న అతనిపై అనేక చర్చలు జరుగుతున్న నేపథ్యంలో వేణు స్వామి, అతని భార్య ఒక వీడియో చేసి సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఆ వీడియోలో తమకు అండగా బ్రాహ్మణ సమాజ మద్దతు ఇవ్వాలని, జర్నలిస్టులు మద్దతు ఇవ్వాలని, చదువుకున్న వారు మద్దతు ఇవ్వాలని బహిరంగంగా కోరిన నేపథ్యంలో శ్రీధర్ శర్మ గురువారం బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

అతని కులం బీసీ సామాజిక వర్గంలో ఉన్న చాత్తాద శ్రీ వైష్ణవ కులమని, అతను బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తని, బ్రాహ్మణ సామాజిక వర్గంలో అతను జన్మించలేదని, వారి పూర్వీకులు గుంటూరు జిల్లా, తెనాలి దగ్గర మంచికలపూడి గ్రామంలో సాతాను అంటే చాత్తాద శ్రీ వైష్ణవ కులానికి సంబంధించిన వారని శ్రీధర్ వర్మ వివరించారు. అతను బ్రాహ్మణ కులంలో వుండే వైఖానస శాఖకు సంబంధించిన వ్యక్తినని కొంతకాలం, శ్రీ వైష్ణవ శాఖకు సంబంధించిన వ్యక్తినని కొంతకాలం అతని యూట్యూబ్ వీడియోలో చెప్పుకున్నారని తెలిపారు. అయితే అసలు విషయం మా విచారణలో తేలిందని వివరించారు. అందువల్ల అతను బ్రాహ్మణుడు కాదు...



అతను చేసే మోసపు పనులకు, మోసపు జ్యోతిష్యానికి, బ్రాహ్మణ జాతికి ఎటువంటి సంబంధం లేదు... దయచేసి రాజకీయ నాయకులు, సినీ ఇండస్ట్రీ వారు, సభ్య సమాజంలో మిగిలిన ప్రజలు అతనిని నమ్మి ఆర్థికంగా, సామాజికంగా, శారీరకంగా నష్టపోవద్దు. అతని వల్ల నష్టపోయిన వాళ్ళు ఎవరైనా ఉంటే వెంటనే మీమీ ప్రాంతాల్లో అతనిపై చట్ట ప్రకారం పోలీస్ కేసులు పెట్టవలసిందిగా బ్రాహ్మణ చైతన్య వేదిక సభ్య సమాజానికి విజ్ఞప్తి చేస్తోంది.

అతను తెలంగాణ ప్రాంతంలో నివసిస్తున్నారు కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటువంటి మోసగాళ్ల మోసాలకు అడ్డుకట్ట వేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి శబరి శర్మ, వడ్లమూడి రాజా, చిలుమూరు ఫణి శర్మ, వంగవీటి చైతన్య శర్మ, వడ్డమాను ప్రసాదు శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## పాలకులకు సెంటిమెంట్ ఆ గ్రామం.. అయినా

# నో.. డెవలప్‌మెంట్



- గెలిచేదాక ఒక లెక్క.. గెలిచిన తర్వాత మరో లెక్క
- ఇప్పటిదాకా ఇదే ట్రెండ్..కూటమి సర్కారైనా మారుస్తుందా వీరి ఫేట్
- పల్నాడు జిల్లా గర్నెపూడి గ్రామ సమస్యలపై మహానాడు స్పెషల్ రిపోర్ట్

మహానాడు ఫోకస్

పల్నాడు,మహానాడు:
రాష్ట్రానికి తూర్పు దిక్కున ఉన్న మారుమూల గ్రామం. తూర్పును సూర్యుడి ఉదయించి లోకం అంతా వెలుగులు పంచుతున్నా.. తూర్పు దిక్కునే ఉన్న ఈ ఊరికి మాత్రం ఇంకా వెలుగులు రావడం లేదు. ఎన్నికల ప్రచార సమ యంలో తూర్పు సెంటిమెంట్‌తో ఇక్కడే తమ ప్రచారాలను మొదలుపెట్టి ప్రజాతీర్పుతో గెలిచి అసెంబ్లీలో, పార్లమెంటులో అడుగెడుతున్నా.. వీరి సమస్యలు మాత్రం ఒక్క అడుగూ ముందుకు పడడం లేదు..

పల్నాడు జిల్లాలోని గర్నెపూడి గ్రామంలోకి మహానాడు రిపోర్టింగ్ టీమ్ వెళ్లింది. అక్కడ సమస్యలు తెలుసుకుని పాలకులకు వీరి గోడు వినిపిద్దామని అడుగుపెట్టిన మహానాడు మీడియా రిపోర్టింగ్ టీమ్ కు అనేక సమస్యలు కనిపించాయి. అధ్వాన్న పారిశుద్ధ్యం, అస్తవ్యస్త రోడ్లు, మురుగు కాలువలు, తాగునీటి వెతలు, వెలగని వీధిదీపాలు..ఇలా ఒకటా రెండా సమస్యలతోనే తరాలుగా సహవాసం చేస్తున్న ఈ గ్రామ ప్రజల దైనీయ స్థితి కనిపించింది. ఒక గ్రామంలో ఎన్ని సమస్యలుంటాయో అన్ని సమస్యలు అక్కడ తిష్టవేశాయి. పల్లె అభివృద్ధిని పట్టాలెక్కిస్తామని, పాలకులు పదేపదే ఎన్నికల సమయంలో చెప్పే మాటలు అన్నీ బుట్టదాఖలయ్యాయని అక్కడి పరిస్థితులు చూస్తే అర్థమైంది.

సత్తెనపల్లి, తాడికొండ నియోజకవర్గాల సరిహద్దులో ఉండడం వీరికి శాపంగా మారింది. రెండు నియోజవకర్గాల రాజకీయ ఆధిపత్యం, అధికారుల అయోమయ స్థితితో ఈ గ్రామ అభివృద్ధి ఎవరికీ పట్టడం లేదు. ఫలితంగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు అభివృద్ధికి నోచుకోకుండా పోతోంది ..ఎవరికీ పట్టకుండా పోయింది గ్రామ ప్రజల ఆలనా.. పాలనా.. ఎవరికి చెప్పుకోవాలమేం అంటూ గ్రామస్తులు వాపోతున్నారు.

నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ కు వెళ్లాలన్నా.. ఆసుపత్రి కోసం గుంటూరు వెళ్లాలన్నా సిరిపురం రోడ్డు గుండానే వెళ్లాలి.. కానీ ఆ రోడ్డు అంతా గుంతలమయమైంది. మారుమూల పల్లెలు సైతం తాచుపాములాంటి తారు రోడ్డులతో వెలిగిపోతూంటే... 1500 మంది ప్రజలు నివాసం ఉండే ఈ





గ్రామానికి కనీసం మెటల్ రోడ్డు కూడా సరిగా లేకపోవడం ఆశ్చర్యపరుస్తుంది. స్కూలు పిల్లలు నిత్యం ఆటోలో ఈ రోడ్డుపైనే వెళ్తున్నారు.దిన దినగండం అన్నట్టు ఇక్కడ స్కూలు పిల్లల పోరాటం సాగుతుంది. ఆటోలో, బైక్‌ల మీద ప్రయాణంతో నరకం చూస్తున్నారు విద్యార్థులు.

ఓవైపు గ్రామస్వరాజ్యం అంటూ పెద్ద పెద్ద డైలాగులు పలికిన గత పాలకులు.. ఈ గ్రామం అభివృద్ధికి కనీస నిధులు కూడా మంజూరు చేయలేదన్నది నిర్వివాదాంశం.. 14వ ఆర్థిక సంఘం, 15వ ఆర్థిక సంఘం నిధులను ఈ గ్రామాభివృద్ధికి ఖర్చు చేసి ఉంటే.. పరిస్థితి మరోలా ఉండేది.. 14వ ఆర్థిక సంఘం నిధులు అప్పటి పాలకుల నిర్లక్ష్యంతో ఖర్చుచేయలేని పరిస్థితి. 15వ ఆర్థిక సంఘం




నిధుల కింద..కనీసం 5లక్షల నుంచి 30 లక్షల వరకూ గ్రామ పంచాయతీ నిధులు మంజూరయ్యాయి ఆ నిధులను కూడా ఈ గ్రామాభివృద్ధికి ఖర్చుచేసిన దాఖలాలు కనిపించడం లేదు. వాస్తవానికి ఈ గ్రామంలో 2014-19 కాలంలో అప్పటి ఎమ్మెల్యే కోడెల శివప్రసాద్ సారథ్యంలో కొంత అభివృద్ధి పనులు జరిగాయి. అంతకుముందు ఆ తర్వాత సత్తెనపల్లి నియోజకవర్గంలో ప్రధానంగా ఈ గ్రామంలో అభివృద్ధి మచ్చుకైనా కనిపించలేదు.

మట్టినే నమ్ముకుని సాగుచేస్తున్న రైతన్నలు..రైతు కూలీలు.. రోజువారీ పనులు చేసుకునే కూలీలు ఈ గ్రామంలో ఎక్కువగా నివసిస్తుంటారు. అలాంటివారందరికీ ఈ గ్రామంలో సమస్యలను తీర్చే నాధుడేకనిపించక మహానాడు మీడియాకు తమ గోడు చెప్పుకున్నారు.

తరాలు మారినా వీరి తలరాతలు మారడం లేదు. అన్నట్టుగా మూడు తరాల వారు ఈ గ్రామంలో సమస్యలకు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నారు. ఎన్నికలప్పుడు హడావిడిగా వచ్చి ఇక్కడ ప్రచారం చేసుకోవడం హామీలివ్వడమే తప్ప.. సమస్యలకు ఒక శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం మాత్రం చేయకపోవడం దురదృష్టకరం. అలాంటి వారికి కనువిప్పు కలిగించి ఈ సమస్యలను ఆయా అధికారులకు, పాలకుల చెవినపడేలా వినిపించడం, ఇక్కడ దయనీయ దృశ్యాలను వారి దృష్టికి తీసుకెళ్లడమే మహానాడు మీడియా లక్ష్యం..నరసారావు పేట ఎంపీ లావుక్రుష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కూటమి ప్రభుత్వంలో కీలక నేతలుగా ఉన్నారు. ఈ నేతల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లడం.. సమస్యలకు పరిష్కారం చూపడం మా ముందున్న బాధ్యత.

ఈ సమస్యలకు పరిష్కారం కనుగొని మళ్లీ మీ ముందుకు వస్తుంది మహానాడు మీడియా...





జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 23, ఆగస్టు 2024

# మోదీ సర్కారుపై కాంగ్రెస్ మరొక పోరాటం సాగిస్తోంది

◆ **ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి**

**విజయవాడ, మహానాడు:**

నాడు బ్రిటిష్ వారిపై నిస్వార్ధంగా పోరాడి, స్వేచ్ఛయే లక్ష్యంగా అలుపెరగని సుదీర్ఘ సమరం చేసి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. ఇప్పుడు దేశం కోసం రిమోట్ కంట్రోల్ తో నడుస్తున్న మోదీ సర్కారుపై మరొక పోరాటం సాగిస్తోందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆమె గురువారం మీడియాతో మాట్లాడారు. ఈరోజు మరోసారి ప్రజాధనాన్ని లూటీ చేస్తూ, ప్రజల ఆస్తులను విచక్షణా రహితంగా దోచుకుంటున్న కార్పొరేట్ జలగలు.. వారిని పెంచి పోషిస్తున్నది మోదీ సర్కార్ అని విమర్శించారు.

సెబీ చీఫ్ మాధబి పూరీ పై వచ్చిన తీవ్ర ఆరోపణలపై విచారణ జరపకుండా, అదానీ పెట్టుబడులకు సంబంధించి ఆమె పాత్ర గురించి యావత్ దేశం నిరసన తెలుపుతున్న వేళ, నిమ్మకు నీరెత్తకుండా, మౌనం వహిస్తూ, పైపెచ్చు అటు ఆమెను, ఇటు అదానిని కాపాడే కుటిల ప్రయత్నాలను చేస్తున్న మోదీ సర్కారు దివాళాకోరుతనాన్ని నిరసిస్తూ, ఇండియా కూటమి నేడు దేశవ్యాప్తంగా ఈడీ ఆఫీసుల ఎదుట ధర్నాలు నిర్వహిస్తోంది... దేశంలోని 10 కోట్ల మంది పెట్టుబడిదారుల ఆందోళనను ఏమాత్రం పట్టించుకోకుండా, నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తున్న బీజేపీ సర్కారును నిలదీస్తూ, మాదబీ పూరి విషయంలో వెనువెంటనే జేపీసీ వేసి, సిబిఐ, ఈడీ సమగ్ర విచారణకు ఆదేశించాలని, 140 కోట్ల ప్రజల తరపున కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.

ఇటువంటి క్యాపిటలిస్టు రక్కసి ధోరణిని ప్రజలమీదకు రుద్దుతూ, ప్రభుత్వ సంస్థలను తన జేబుసంస్థలుగా మార్చి, కేవలం ప్రతిపక్షాల మీద కక్షపూరిత దాడులకు మాత్రమే వాటిని



వాడుకునే మోదీ నియంత పాలనపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది. అదానీ లాభాలు మోదీ లాభాలుగా, అదానీ సంస్థల వృద్ధి, బీజేపీ వృద్ధిగా మారిన దారుణ పరిస్థితుల్లోకి దేశాన్ని నెట్టేశారు మోదీ. దీనిపై దర్యాప్తు ప్రారంభించడం ప్రభుత్వానికి నైతిక, వృత్తిపరమైన బాధ్యత.

ఇంత తీవ్రమైన ఆరోపణపై మౌనం వహించి, మీ కార్పొరేట్ మిత్రులను కాపాడటానికి అన్ని కుటిల మార్గాలను వాడుకోవటం ఎంతో సిగ్గుచేటు అని షర్మిల దుయ్యబట్టారు.



# తల్లికోసం మొక్క స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి

◆ **ఏక్ పెడ్ మా కే నామ్ నినాదంతో మొక్కను నాటి పర్యావరణను పరిరక్షిద్దాం**

◆ **జిల్లా కలెక్టర్ డా.జి. సృజన**

**గుంటుపల్లి,మహానాడు:**

మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఏకైక మార్గమని తల్లిపై ఉన్న ప్రేమ గౌరవానికి స్ఫూర్తిగా ఏక్ పెడ్ మా కే నామ్ నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా కాలుష్య రహిత భవిష్యత్తుకు దోహద పడినవారమవుతామని జిల్లా కలక్టర్ డా.జి. సృజన అన్నారు.

పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏక్ పెడ్ మా కే నామ్ కార్య క్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ జి. సృజన ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి మొక్కలను నాటారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా అనేక సమస్యలను ఎదురుకోవలసి వస్తుందన్నారు. ముఖ్యంగా తుఫాన్, ఉప్పెన, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు జీవన విధానంలో వైవిధ్యమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షణ వాతావరణ సమతుల్యానికి మొక్కలు నాటడమే ప్రధాన కర్తవ్యమన్నారు. 2025 మార్చి నాటికి దేశ వ్యాప్తంగా 140 కోట్ల మొక్కలను నాటలనే లక్ష్యంతో దేశ ప్రధానమంత్రి సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిం దన్నారు.

ప్రతి ఒక్కరూ వారి తల్లిపై ఉన్న ప్రేమ ఆప్యాయత అనురాగానికి గుర్తుగా ఒక మొక్కను నాటడం ద్వారా తల్లిని గౌరవించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా



జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు చెరువు గట్లు కాలవ గట్లు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. సునీత మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటి సంరక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో కొబ్బరి, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ, సీతాఫలం, నేరేడు వంటి ఫల మొక్కలతో పాటు మల్లె, గులాబి, మందారం తదితర పూల మొక్కలను నాటి విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో రామకృష్ణ నాయక్, గ్రామ సర్పంచ్ బి. కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్లాంట్ మేనేజర్ కె. ఉషా, ఏపీవో ఎం.ప్రమీల, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు?.

# బంగ్లాదేశ్‌లో అనిశ్చితి..
## అంతర్లీన సమస్యలు అంతమయ్యేనా?




1971లో పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందిన ప్రభావం దేశం యొక్క రాజకీయ దృశ్యంలో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. స్వాతంత్ర్యం కోసం హింసాత్మక పోరాటం 3 మిలియన్ల మంది ప్రాణాలను బలిగొంది, లెక్కలేనన్ని స్త్రీలు అత్యాచారానికి గురయ్యారు, ఇది బంగ్లాదేశ్ రాజకీయాల్లో లోతైన విభజన మరియు ప్రభావవంతమైన అంశంగా మిగిలిపోయింది.

షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ చాలా కాలంగా స్వాతంత్ర్య వారసత్వానికి సంరక్షకునిగా నిలిచింది.

ఈ వైఖరి దాని రాజకీయ గుర్తింపు మరియు వ్యూహానికి మూలస్తంభం గా ఉంది, ప్రత్యేకించి ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీతో పోటీలో ఉంది. జియావుర్ రెహ్మాన్ స్థాపించిన బిఎన్పి, స్వాతంత్ర్య యుద్ధం లో ముఖ్యమైన పాత్ర పోషించి, ఆ తర్వాత అధ్యక్షుడిగా మారిన ఆర్మీ అధికారి. జియావుర్ రెహ్మాన్ మద్దతుదారులు మొదట స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు, అవామీ లీగ్ వ్యవస్థాపకుడు హసీనా తండ్రి అయిన షేక్ ముజిబుర్ రెహ్మాన్ కాదని పేర్కొన్నారు. ఈ చారిత్రక వివాదం రెండు పార్టీల మధ్య తీవ్రమైన మరియు తరచుగా హింసాత్మకమైన పోటీని మరింత తీవ్రతరం చేస్తుంది.

హసీనా తన ప్రత్యర్థులను అప్రతిష్టపాలు చేయడానికి యుద్ధ సమయంలో పాకిస్తాన్ సైన్యం తో కొన్ని సమూహాల సహకారాన్ని తరచుగా ఉపయోగించుకుంటుంది. ఈ వ్యూహం ఇటీవల నిరసనల సమయంలో తిరిగి తెరపైకి వచ్చింది, ఆమె ప్రదర్శనకారులు "రజాకార్లు" అని ప్రస్తావించింది, ఇది పాకిస్తాన్ సైన్యానికి మద్దతు ఇచ్చే బెంగాలీ మిలీషియా అవమానకరమైన పదం, ఇది ఉద్రిక్తతలను మరింత పెంచింది.

ప్రభుత్వ ఉద్యోగాలకు న్యాయమైన ప్రవేశం కల్పించాలనే డిమాండ్‌తో ఇటీవలి విద్యార్థుల నేతృత్వంలోని నిరసనలు చెలరేగాయి ఇది హింసాత్మక ప్రభుత్వ ప్రతిస్పందనల ద్వారా తీవ్రమైంది, షేక్ హసీనా రాజీనామా చేసి దేశం నుండి పారిపోవడానికి దారితీసింది. ఎన్నికలు నిర్వహించే వరకు మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రణాళికలను ప్రకటించి, సైన్యం నియంత్రణలోకి వచ్చింది. మిలిటరీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్, నిరసనకారులను స్వదేశానికి తిరిగి రావాలని కోరారు అలాగే హత్యలపై విచారణకు హామీ ఇచ్చారు.

1990ల నుండి బంగ్లాదేశ్ రాజకీయాలను వర్ణించిన అవామీ లీగ్ మరియు బిఎన్పీ మధ్య ఆధిపత్య పోరాటాల చక్రాన్ని విచ్ఛిన్నం చేయగల కొత్త రాజకీయ చైతన్యం ఉద్భవించవచ్చని సైనిక జోక్యం కొందరిలో ఆశలు రేకెత్తించింది, 1990ల నుండి, సైనిక పాలన తర్వాత ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడింది.

దాదాపు నెల రోజుల పాటు జరిగిన తీవ్ర వ్యతిరేక కోటా మరియు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనల తర్వాత ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి పారిపోయారు. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాల కోటా విధానంలో సంస్కరణల కోసం పిలుపుగా ప్రారంభమైన నిరసనలు, హసీనా రాజీనామాకు డిమాండ్ చేస్తూ శక్తివంతమైన ఉద్యమంగా పరిణామం చెందాయి. విద్యార్థి నాయకుడు నహిద్ ఇస్లాం నేతృత్వంలో, దేశవ్యాప్త ప్రదర్శనలు ప్రధానమంత్రి నివాసాన్ని ముట్టడించి, ప్రజా ఉద్యమానికి విజయాన్ని ప్రకటించడంలో నిరసనకారులు ముగిశాయి.

యుద్ధ అనుభవజ్ఞులు మరియు స్వాతంత్ర్య సమర యోధులు వారసులకు 30 శాతం కోటాను పునరుద్ధరించాలని 2024 జూన్‌లో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయంతో ఈ ఉద్యమం ప్రారంభమైంది. కోటా వివక్షతో కూడుకున్నదని, ప్రభుత్వ ఉద్యోగాలు ప్రవేశాన్ని నియంత్రించేందుకు రాజకీయంగా అవకతవకలు జరిగాయని విద్యార్థులు వాదిస్తున్నారు. ఈ భావన ఢాకా విశ్వవిద్యాలయంలో సోషియాలజీ విద్యార్థి మరియు ప్రముఖ మానవ హక్కుల పరిరక్షకుడు అయిన నాహిద్ ఇస్లాంచే సమన్వయం చేయబడిన 'వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు' ఉద్యమానికి ఆజ్యం పోసింది.

నాహిద్ ఇస్లాం ప్రస్తుతం ఢాకా యూనివర్సిటీ లో సోషియాలజీ విభాగంలో విద్యార్థి. అతను మానవ హక్కుల పరిరక్షకుడిగా చేసిన పనికి గుర్తింపు పొందారు. నాహిద్ 'వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు' ఉద్యమానికి జాతీయ సమన్వయకర్తలలో ఒకరిగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో కోటా విధానంలో సంస్కరణలు తీసుకురావాలని ఉద్యమం పిలుపునిచ్చింది, ఇది వివక్ష మరియు రాజకీయంగా తారుమారు చేయబడింది. నహిద్ షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. నిరసనలను అణిచివేసేందుకు వీధుల్లో మోహరించిన "ఉగ్రవాదులు" అని అతను బహిరంగంగా లేబుల్ చేసాడు.

షాబాగ్‌లో జరిగిన ఒక ర్యాలీలో, విద్యార్థులు "ఈరోజు కర్రలు ఎత్తుకున్నారు" అవసరమైతే "ఆయుధాలు తీసుకోవడానికి" సిద్ధంగా ఉన్నారని నహిద్ ప్రకటించారు. జూలై 19, 2024న, సాబుజ్‌బాగ్‌లోని ఒక ఇంటి నుండి సాధారణ దుస్తులలో ఉన్న కనీసం 25 మంది వ్యక్తులు నహిద్‌ను అపహరించారు. నిరసనలలో అతని ప్రమేయం గురించి విచారణ సమయంలో అతను కళ్లకు గంతలు కట్టి, చేతికి సంకెళ్లు వేసి, హింసించారు. అతను రెండు రోజుల తరువాత, అపస్మారక స్థితిలో పుర్బాచల్‌లోని వంతెన క్రింద పడేసారు.

మళ్ళీ జూలై 26, 2024న, ధన్మొండిలోని గోనోషస్థయా నగర్ హాస్పిటల్ నుండి అతన్ని కిడ్నాప్ చేశారు, అక్కడ వివిధ గూఢచార సంస్థల నుండి వచ్చిన వ్యక్తులు అతనిని తీసుకెళ్లారు. పోలీసులు తమ ప్రమేయం లేదని కొట్టిపారేశారు. సోమవారం, దేశవ్యాప్తంగా కర్ఫ్యూను ధిక్కరిస్తూ, నిరసనకారులు ప్రధానమంత్రి నివాసాన్ని ముట్టడించారు, హసీనా రాజీనామా మరియు దేశం నుండి పారి పోవాల్సి వచ్చింది. రాజీనామా విద్యార్థుల నేతృత్వంలోని ఉద్యమానికి గణనీయమైన విజయాన్ని సూచిస్తుంది ఇది బంగ్లాదేశ్ రాజకీయ దృశ్యంలో ఒక మలుపు.

సైన్యం తమ నియంత్రణలోకి వచ్చిందని, ఎన్నికలు జరిగే వరకు తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. జనరల్ వాకర్-ఉజ్-జమాన్ నిరసనకారులను స్వదేశానికి తిరిగి రావాలని పిలుపునిచ్చారు, నిరసనల సమయంలో జరిగిన హత్యలపై విచారణకు హామీ ఇచ్చారు.

ఇది రాజకీయ అస్థిరత, హింస యొక్క గత నమూనాలను పునరావృతం చేయదని చాలా మంది ఆశిస్తున్నారు. నహిద్ ఇస్లాం నాయకత్వం ఒక ముఖ్యమైన రాజకీయ మార్పును తీసుకురావడమే కాకుండా బంగ్లాదేశ్‌లో విద్యార్థుల క్రియాశీలత శక్తిని హైలైట్ చేసింది. దేశం ముందుకు సాగుతున్నప్పుడు, మరింత న్యాయమైన సమానమైన రాజకీయ వ్యవస్థను రూపొందించడంలో నహిద్ వంటి యువ నాయకుల పాత్ర కీలకం.

ప్రభుత్వ ఉద్యోగాలకు న్యాయమైన ప్రవేశం కల్పించాలనే డిమాండ్లపై మొదట్లో నిరసనలు ప్రారంభమయ్యాయి. 1971లో పాకిస్తాన్ నుండి స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారి కుటుంబాలకు 30% ప్రభుత్వ ఉద్యోగాలను రిజర్వ్ చేసే వివాదాస్పద కోటా విధానాన్ని తొలగించాలని విద్యార్థులు పిలుపునిచ్చారు. దాదాపు 300 మందిని బలిగొన్న ప్రభుత్వం ఘోరమైన శక్తితో ప్రతిస్పందించినప్పుడు, నిరసనలు విస్తృతంగా పెరిగాయి.

- **జూన్ 2024:** హసీనా ప్రభుత్వం 2018లో తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేస్తూ, ఉద్యోగ కోటా విధానాన్ని హైకోర్టు పునరుద్ధరించిన తర్వాత యూనివర్సిటీ క్యాంపస్‌లలో నిరసనలు ప్రారంభమయ్యాయి.
- **జూలై 21, 2024:** సుప్రీంకోర్ట్ హైకోర్టు యొక్క ఉత్తర్వును తోసిపుచ్చింది మరియు 93% ఉద్యోగాలు మెరిట్‌పై అభ్యర్థులకు అందుబాటులో ఉండాలని, చాలా వరకు విద్యార్థుల డిమాండ్లను తీర్చాలని ఆదేశించింది. అయినప్పటికీ, నిరసనలపై ప్రభుత్వం యొక్క హింసాత్మక అణిచివేత కొనసాగుతోంది.
- **జూలై 2024 చివరిలో:** ఇంటర్నెట్ సేవలు నిలిపి వేయబడ్డాయి మరియు పోలీసులు మరియు అధికార పార్టీ మద్దతుదారులు నిరసనకారులపై ప్రత్యక్ష కాల్పులు మరియు కొడవళ్లతో దాడి చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. రాత్రిపూట దాడులు 11,000 మంది అరెస్టులకు దారితీశాయి.
- **ఆగష్టు 2024 ప్రారంభంలో:** హసీనా రాజీనామా, బహిరంగ క్షమాపణలు, ఇంటర్నెట్ కనెక్షన్‌ల పునరుద్ధరణ, అరెస్టయిన వ్యక్తులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు తీవ్రమయ్యాయి. సోమవారం భారీ నిరసనకు పిలుపునిచ్చారు.
- **ఆదివారం, ఆగస్టు 2024:** నిరసనకారులు, భద్రతా దళాలు మరియు అధికార పార్టీ మద్దతుదారుల మధ్య జరిగిన ఘర్షణలో దాదాపు 400 మంది చనిపోయారు.
- **సోమవారం, ఆగస్టు 2024:** హసీనా ఊహించని విధంగా హెలికాప్టర్‌లో దేశం విడిచి పారిపోయింది, ఢాకా వీధుల్లో విస్తృతమైన ఆనందోత్సాహాలకు దారితీసింది.

### అంతర్లీన సమస్యలు

- **ఫ్లాగింగ్ ఎకానమీ:** ఒకప్పుడు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉన్న బంగ్లాదేశ్ ఇప్పుడు స్తబ్దతను ఎదుర్కొంటోంది. అభివృద్ధి చెందుతున్న గార్మెంట్స్ రంగం మందగించింది, ద్రవ్యోల్బణం సంవత్సరానికి 10% ఉంటుంది మరియు డాలర్ నిల్వలు తగ్గిపోతున్నాయి.
- **అధిక యువత నిరుద్యోగం:** 170 మిలియన్ల జనాభా ఉన్న దేశంలో దాదాపు 32 మిలియన్ల మంది యువకులు పని లేదా విద్యకు దూరంగా ఉన్నారు. ప్రభుత్వ రంగ ఉద్యోగాలు, వారి రెగ్యులర్ వేతన పెంపు మరియు ప్రత్యేకాధికారాల, కోటా వ్యవస్థపై ఉద్రిక్తతలు మరింత తీవ్రతరం చేస్తూ, ఎక్కువగా కోరుతున్నారు.

హసీనా ప్రభుత్వం మొదట్లో జమాతే ఇస్లామీ మరియు బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ వంటి ప్రతిపక్ష పార్టీలను నిందిస్తూ హింసలో విద్యార్థుల ప్రమేయాన్ని నిరాకరించింది. అయితే, ప్రభుత్వం మితిమీరిన బలప్రయోగానికి హక్కుల సంఘాలు మరియు అంతర్జాతీయ సమాజం విస్తృతంగా విమర్శించింది. రాజకీయ అస్థిరత మరియు ఆర్థిక సవాళ్లతో పోరాడుతున్న బంగ్లాదేశ్ అనిశ్చిత భవిష్యత్తును ఎదుర్కొంటోంది. షేక్ హసీనా నిష్క్రమణ ఒక ముఖ్యమైన మలుపును సూచిస్తుంది, అయితే నిరసనల నేపథ్యంలో దేశం న్యాయం మరియు సంస్కరణలను కోరుతున్నందున ముందుకు వెళ్లేమార్గం అస్పష్టంగా ఉంది.

**- డా. ముచ్చుకోట సురేష్ బాబు**
అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక



అదానీ కుంభకోణంపై ఈడీ విచారణ చేయాలని ఈడీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, సల్మాన్ ఖుర్షీద్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 23, ఆగస్టు 2024



తెలంగాణ ముద్దుబిడ్డ, హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్కర్‌ని కలిసి అక్టోబర్ 23న నిర్వహించే 'అలయ్ – బలయ్' కార్యక్రమానికి ఆహ్వానించారు.



**సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీసర్ జిలేలం బి.టఫ్సీ**

## ఎసెన్షియా కంపెనీ యజమాని ఫోన్ స్విచ్ఛాఫ్

- **చర్యలు తీవ్రంగా ఉంటాయని హోం మంత్రి హెచ్చరిక**



**అమరావతి, మహానాడు:** అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీ యజమాని కిరణ్ రెడ్డి అమెరికాలో ఉన్నట్టు ఏపీ అధికారులు గుర్తించారు. కంపెనీ యజమాని కిరణ్ రెడ్డి ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో ప్రభుత్వం తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఘటనపై మెసేజ్ పంపినా కిరణ్ రెడ్డి స్పందించ లేదని హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై తీవ్రమైన చర్యలు ఉంటాయన్న హోంమంత్రి హెచ్చరించారు. కాగా, ఎసెన్షియా ఫార్మా యాజ మాన్యంపై రాంబిల్లి పోలీసులు కేసు నమోదు నమోదు చేశారు.

## ఈడీ ఆఫీసుల వద్ద ధర్నాలు వృథా ప్రయాస

- **బీజేపీ ఏపీ ప్రధాన అధికార ప్రతినిధి లంక దినకర్**

**విజయవాడ, మహానాడు:** హిండెన్‌బర్గ్ అధినేత జార్జ్ సోరోస్ సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ ఈడీ, సీబీఐ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తోంది. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీతో కలిసి ఎల్లప్పుడూ కుమ్మక్కై మన దేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని బీజేపీ ఏపీ ప్రధాన అధికార ప్రతినిధి లంక దినకర్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.



ప్రస్తుతం మన దేశంలో ఎవరూ హిండెన్‌బర్గ్ రిపోర్టుల ద్వారా తమ కోరికలను తీర్చుకోవాలనుకున్నా ప్రజలు ప్రతిస్పందించడం లేదు. ఈమధ్య వారి నివేదిక ప్రచురించిన తర్వాత స్టాక్ మార్కెట్ స్పందించిన తీరు రుజువు చేసింది. ఇప్పుడు, రాహుల్ గాంధీ హిండెన్‌బర్గ్‌తో నిరర్థకమైన కసరత్తుపై ప్రజలు విసుగు చెందారు. ఎందుకంటే వారి అంచనాలు విఫలమయ్యాయి, వారి నివేదిక తర్వాత రోజున స్టాక్ మార్కెట్ సానుకూలంగా స్పందించిందన్నారు.

హిండెన్‌బర్గ్ నివేదిక ఆరోపణలపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నివేదికను దేశ ప్రజలు చూసిన అనంతరం హిండెన్‌బర్గ్ రాహుల్ గాంధీ మధ్య స్నేహం ఉందన్న సంగతిని ఎప్పుడో గుర్తించారు. తెలంగాణ, కేరళ, గతంలో రాజస్థాన్‌లో ప్రభుత్వంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు అదానీ గ్రూపు నుండి వేల కోట్ల పెట్టుబడులు కోసం అర్రులు చాచారు. ఎందుకు ఇప్పటికీ ఆ సంస్థతో ఒప్పందాలు చేసుకుంటున్నారు? మరోవంక రాజకీయ ప్రయోజనాల కోసం అదే గ్రూపునను ఎందుకు బీజేపీ కి ఆపాదిస్తూ విమర్శిస్తున్నారు? ఈ ద్వంద వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ఎవరైనా చట్టవిరుద్ధమైన అవినీతికి పాల్పడితే, ఏ రెగ్యులేటరీ బాడీ, సంస్థల నుండి తప్పించుకోలేరు. అందువల్ల, రాహుల్ గాంధీ భయపడాల్సిన అవసరం లేదు. అతను దోషి కానట్టయితే సంతోషంగా ఉండడం మేలు. ఈడీ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించడం ద్వారా, దర్యాప్తు అధికారులను బెదిరించడం ద్వారా చట్టం నుంచి ఎన్నటికీ తప్పించుకోలేరు.

# ఏపీలో మున్సిపల్ కమిషనర్ల బదిలీ.. ఉత్తర్వులు జారీ

**విజయవాడ, మహానాడు:** ఏపీలో పలువురు మున్సిపల్ కమిషనర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు 24 మందిని బదిలీ చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో వెల్లడించింది. కమిష నర్ల బదిలీపై మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ గురు వారం ఒక ప్రకటన విడుదల చేశారు. పలువురు కమిషనర్లను మాతృశాఖకు సర్కార్ బదిలీ చేసింది. మరికొంతమంది కమిషనర్లను మున్సిపల్ శాఖ డైరెక్టర్‌కు రిపోర్ట్ చేయాలని ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

**ఏపీలో 24 మంది మున్సిపల్ కమిషనర్ల బదిలీలు**

1. నెల్లిమర్లలో శానిటరీ ఇన్స్పెక్టర్‌గా ఉన్న పి. బాలాజీ ప్రసాద్‌ను ఆమదాలవలస మున్సిపల్ కమిషనర్ గా నియామకం
2. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా ఉన్న పి.నల్లనయ్యను విజయ నగరం మున్సిపల్ కమిషనర్‌గా నియామకం
3. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో సూప రింటెండెంట్ జె.సురేంద్రను నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు
4. భీమవరం మునిసిపాలిటీలో అసిస్టెంట్ కమిష నర్ ఎ.శ్రీవిద్య సామర్లకోట మున్సిపల్ కమిష నర్‌గా నియమితులయ్యారు
5. కె.వి.వి.ఆర్.రాజును అమలాపురం మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు.
6. వినుకొండ మున్సిపల్ కమిషనర్ టి.ఎల్.పి. ఎస్.ఎస్. కృష్ణవేణిని నిడదవోలు మున్సిపల్ కమిషనర్‌గా
7. ఆదోని మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డిని భీమవరం కమిషనర్‌గా
8. ఎ.భాను ప్రతాప్‌ను ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా
9. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కమిషనర్ ఇ.వి.



రమణబాబును నందిగామ మున్సిపల్ కమిషనర్‌గా
10. పొదిలి మున్సిపల్ కమిషనర్ ఎల్.చంద్రశేఖర్ రెడ్డిని బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కమిషనర్ గా
11. శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబును పొన్నూరు కమిషనర్‌గా
12. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో శానిటరీ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న కె.చెన్నయ్యను గుర జాల మున్సిపల్ కమిషనర్‌గా
13. సత్తెనపల్లిమునిసిపాలిటీలో రెవెన్యూ అధికారిగా పని చేస్తున్న ఎం.వి.అప్పారావును దాచేపల్లి మున్సిపల్ కమిషనర్‌గా
14. పిడుగురాళ్ళ మునిసిపాలిటీలో రెవెన్యూ అధి కారిగా ఉన్న పి.శ్రీధర్‌ను అదే మునిసిపాలిటీలో కమిషనర్‌గా
15. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో శాని టరీ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.సుభాష్ చంద్ర బోస్‌ను వినుకొండ మున్సిపల్ కమిషనర్‌గా
16. నరసాపురం మున్సిపల్ కమిషనర్ కె.వెంక టేశ్వరరావును ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా
17. మాచర్ల మున్సిపాలిటీలో మేనేజర్‌గా పని చేస్తున్న డి.వెంకటదాస్‌ను గిద్దలూరు మున్సిపల్ కమిషనర్‌గా
18. తెనాలి మునిసిపాలిటీ లో అసిస్టెంట్ కమిషనర్ కె.అనూషను కందుకూరు మున్సిపాలిటీ కమిషనర్‌గా
19. ముమ్మడివరం కమిషనర్ కె.వెంకటరామిరెడ్డిని ఆళ్లగడ్డ కమిషనర్‌గా
20. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో జోనల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణను తాడిపత్రి కమిషనర్‌గా
21. కర్నూలు జిల్లా గూడూరు మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్ రెడ్డిని రాయదుర్గం కమిషనర్ గా
22. పెనుకొండ కమిషనర్ ఎస్.వంశీకృష్ణ భార్గవను కళ్యాణదుర్గం కమిషనర్‌గా
23. చిత్తూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలో పని చేస్తున్న వి.వి.నరసింహారెడ్డిని బద్వేలు కమిషనర్‌గా
24. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేస్తున్న ఎం.గోపాలరావును పెదన కమిషనర్‌గా నియమించారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

- **సీఎం రేవంత్‌ను కలిసిన మందకృష్ణ మాదిగ**

**హైదరాబాద్, మహానాడు:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయా లని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. మందకృష్ణతో పాటు మంత్రి దామోదర రాజనరసింహ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, తదితరులు ఉన్నారు.



## ఎట్ల.. రుణమాఫీ చేయలే..
# అన్నట్లుగా సీఎం మాట మార్చాడు

- **కేటీఆర్ విమర్శ**

**చేవెళ్ళ, మహానాడు:** కేసీఆర్ పోయినంక మా షాబాద్‌కు, చేవెళ్లకు కల పోయిందని ఓ పెళ్లికి వెళితే రవీందర్ రెడ్డి అనే తమ్ముడు చెప్పాడు...

రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత మా బతుకులు ఆగమైనయ్ అని రవీందర్ రెడ్డి మాదిరిగానే రాష్ట్రంలోని ప్రతి రైతు అను కుంటు న్నాడు... డిసెంబర్ 9 నాడే మొదటి సంతకం రూ.2 లక్షలు రుణం ఎత్తేస్తా సోనియా గాంధీ మీద ఒట్టేసి చెప్పాడు రేవంత్ రెడ్డి. సచివాలయంలో లంకె బిందెలు ఉంటాయనుకున్నా కానీ అవి లేనే లేవు. ఎట్ల రుణమాఫీ చేయలే అన్నట్లుగా మాట మార్చాడని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. చేవెళ్ల రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు.

కొత్తగా వచ్చాడు కదా ఆయనకు కొంత టైమ్ ఇద్దామని మేము కూడా ఎదురుచూశాం. ఇదే రేవంత్ రెడ్డి బ్యాంకర్లతో సమావేశం పెట్టాడు. 2 లక్షల రుణం మాఫీ కోసం రూ. 49 వేల కోట్లు కావాలని బ్యాంకర్లు చెప్పారు. దీంతో తప్పించుకునేందుకు చావు తెలివితేటలు స్టార్ట్ చేయటం మొదలు పెట్టాడు. ఒక్క ఏడాది కడుపు కట్టుకుంటే రూ. 40 వేల కోట్లు కట్టేస్తా అని 9 వేల కోట్లు కట్ చేసి మీడియా ముందు మాట్లాడాడు. పార్లమెంట్ ఎన్నికల నాటికి ఇక ప్రజలు తనను నమ్మరని భావించి ఎక్కడికి పోతే అక్కడ దేవుళ్ల మీద ఒట్టేసి ఆగస్ట్ 15 కు రుణమాఫీ చేస్తా అని చెప్పాడు. ఆగస్ట్ 15 పోయింది. రుణమాఫీ కాలేదు. దేవుళ్లను కూడా ఈ రేవంత్ రెడ్డి మోసం చేసిండు. దైవ ద్రోహం చేసిండు ఈ దుర్మార్గుడు. కేసీఆర్ ను తిట్టి నాలుగు ఓట్లు వేయించుకొని ఆ తర్వాత అవతలపడ్డాడు. ఆ తర్వాత జులైలో మంత్రివర్గంలో చర్చించి ఏదో విధంగా కటింగ్ పెట్టాలని సీఎంకు మంత్రులు సలహా ఇచ్చారు.



అందుకే కేబినెట్ లో మీటింగ్ నాటికి దాన్ని రూ. 31 వేల కోట్లకు దాన్ని తగ్గించారు. ఇక బడ్జెట్ లో దాన్ని రూ. 26 వేల కోట్లు మాత్రమే పెట్టారు. దీని మీద గట్టిగా అడిగితే చెప్ప చేతకాలేదు.

సబితక్క రేవంత్ రెడ్డికి పాలన చేతనైతలేదని చెబితే కోపం వచ్చి మహిళా శాసనసభ్యులను అవమానించాడు. ఒక ఆడబిడ్డ నాలుగున్నర గంటలు నిలబడి మైక్ ఇవ్వమంటే ఇవ్వకుండా ఏడిపించి దుర్మార్గంగా వ్యవహారించారు. సబితా ఇంద్రారెడ్డి లాంటి నేతను నిండు శాసన సభలో అవమానించాడు. ప్రజలకిచ్చిన హామీలు నేరవేర్చే సత్తా లేని కారణంగానే ఇలా తప్పుడు వ్యాఖ్యలు చేశాడు. రైతు రుణమాఫీ మొత్తం అయిపోయిందని ఖమ్మం జిల్లాలో సీఎం చెప్పటంతో మొత్తం రైతులు తిరగబడ్డారు. దీంతో రేవంత్ రెడ్డికి భయం పట్టుకుంది. నీ సొంత ఊళ్లో రైతులకు వంద శాతం రుణమాఫీ అయినట్లు రైతులు చెబితే రాజీనామా చేస్తా అని నేను సవాల్ చేసినా. నా సవాల్ కు సమ్మాధానం లేదు. స్పందన లేదు. 49 వేల కోట్ల నుంచి 17 వేల కోట్లకు తీసుకొచ్చారు. అదన్నా నిజం అనుకున్నాం. కానీ డిప్యూటీ సీఎం రైతులకు రూ. 7500 కోట్లు మాత్రమే వేసినం అని ఆయనే చెప్పారు.

ఎక్కడ 49 వేల కోట్లు ఎక్కడి రూ. 7500 కోట్లు. అంటే రూ. 7500 కోట్లతోనే దీన్ని ఇక్కడికే ఖతం చేద్దామని చూస్తున్నారు. రైతన్నలు ఆలోచించాలి. మోసం చేసినోన్ని గల్లా పట్టి నిలదీయాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మొత్తం రుణం మాఫీ అయితదని అనుకున్నా అని నర్సాపూర్ లో ఒక రైతు చెప్పాడు. 9 నెలల లేటుకు గాను వడ్డీ అడుగుతున్నారంట. రైతుల మిత్తి తో సహా ఎలాంటి కొర్రీలు, ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందేనన్నదే మన డిమాండ్. రుణమాఫీ లో కటింగ్ పెడితే రైతుభరోసాలో కూడా కటింగ్ లు పెడుతాడు. మీరు ఇప్పుడు వదిలిస్తే తర్వాత కూడా ఇదే విధంగా కోతలు పెట్టుకుంటు పోతాడు. కేసీఆర్ ఉన్నప్పుడు 72 మంది లక్షల రైతులకు రైతు బంధు వేశాం. అప్పుడు లేని సమస్యలు ఇప్పుడు ఎందుకు వస్తున్నయ్. రుణమాఫీ జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. మనం అడగాల్సింది అధికారులను కాదు. కాంగ్రెస్ నాయకులను అడగాలె. రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేయాల్సిందే.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 23, ఆగస్టు 2024

# భూమి లాక్కొని చంపుతామంటున్న 'పిన్నెల్లి' అనుచరులు!

- టీడీపీ సానుభూతి పరులైతే వైసీపీ పాలనలో పింఛన్‌లు కట్
- తప్పుడు పనులకు పాల్పడుతున్న అధికారులపై గ్రీవెన్స్‌లో మంత్రికి ఫిర్యాదు

మంగళగిరి, మహానాడు:

కాపు కార్పొరేషన్ విద్యాదీవెన బాధితులు గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విజ్ఞప్తి చేస్తూ.. గతంలో జరిగిన వెరిఫికేషన్ కు సంబంధించిన విద్యా దీవెన డబ్బులు నేటికి అందలేదని.. దాదాపు 1100 మంది బాధితులు ఉన్నారని.. వారికి సుమారు రూ. 93 కోట్లు పెండింగ్ అమౌంట్ ఇవ్వాలని.. వారిలో సగం మందికి రూ. 5 లక్షల చొప్పున రావాల్సి ఉండగా.. మిగిలిన 550 మందికి ఫుల్ పేమెంట్ పది లక్షలు ఇవ్వాలన్నారు. ఈ డబ్బుల కోసం సుమారు పది మంది కోర్టుకు వెళ్లి అమౌంట్ తెచ్చుకోగా.. మిగతా కేసులు కోర్టులో నడుస్తున్నాయని.. బాధితులు గ్రీవెన్స్ లో బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి సవిత, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు తోట సీతారామలక్ష్మికి అర్జీని అందించి విన్నవించుకున్నారు. దయ చేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. వినతులు స్వీకరించిన మహిళా నేతలు






అర్జీదారుల సమస్యల పరిష్కారానికి అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన సంకుల వెంకటరావమ్మ విజ్ఞప్తి చేస్తూ... తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమి రికార్డులు తారుమారు చేసి.. తనభూమిని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరులు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైసీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు, ఎందూరి కృష్ణారెడ్డి, పల్లపాటి గురుబ్రహ్మం మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు కబ్జా చేశారని, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమారుడి పేరుమీద వారసత్వభూమిగా ఎక్కించారని... దానిపై వారిని ప్రశ్నిస్తే చంపుతామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేసింది. ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్లి అడిగినా అక్కడ పట్టించుకోలేదని దయచేసి వారి నుండి తన భూమిని విడిపించి న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

- గుంటూరులోని లాలా పేటలో ఉన్న పెద్దమసీదుకు కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని వాటిని ఆ మసీద్ ముతవల్లి కలీంబేగ్ కొట్టేస్తున్నారని.. ఇప్పటికే రెడ్డిపాలెంలో ఉన్న 187 ఎకరాల్లో 12 ఎకరాలను కబ్జా చేశారని... అక్కడ ఒక్క ఎకరం విలువ దాదాపు రూ. 10 కోట్లు ఉంటోందని. ఇంత ఆస్తులు ఉన్నా.. మసీదు హక్కుదారులు కూలీ పనులకు పోవాల్సి వస్తోందని.. ముతవల్లి కలీంబేగ్ ఒక్కడే మసీద్ ఆస్తులను దిగమింగుతూ... మసీదు అభివృద్ధిని పట్టించుకోవడంలేదని.. గత సంవత్సరం నుండి కరెంట్ బిల్లు కూడా కట్టలేదని.. అతనిపై ఎన్నో ఫిర్యాదులు చేసినా వక్ఫ్ బోర్డు వాళ్లు పట్టించుకోవడంలేదని.. ముతవల్లి పదవి నుండి కలీంబేగ్ ను తొలగించాలని కరీమ్ అనే వ్యక్తి నేడు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.

- డైరెక్ట్ సర్వే సెటిల్ మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్‌గా పనేస్తున్న భూమిడి సూర్యకాంతి విజ్ఞప్తి చేస్తూ.. విధినిర్వహణలో 2013 నుండి నిబద్ధతతో పనిచేసినందుకు తనకు మండల రెవన్యూ ఇనెస్పెక్టర్ గా ప్రమోషన్ ఇచ్చారని.. అయితే తన ఆఫీసులో చేయని తప్పుకు షోకాజ్ నోటీసులు ఇచ్చి.. రిలీవ్ చేయకుండా వాళ్ల ఆఫీస్ డైరెక్టర్ బి.లత్కర్ ఇబ్బందులు పెడుతున్నారని... ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగనివ్వకుండా చేస్తానని బెదిరిస్తున్నాడని ఆమె గ్రీవెన్స్‌లో కన్నీరు మున్నీరవుతూ ఫిర్యాదు చేశారు.

- కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం బంటుమిల్లికి చెందిన ఏలూరు రంగబాబు, పవన్ కుమార్, శేషుబాబులు గ్రీవెన్స్ లో మంత్రికి ఫిర్యాదు చేస్తూ.. బంటుమిల్లి సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న కె.శ్రీనివాసరావు ల్యాండ్ మాఫియా, కబ్జాదారులతో చేతులు కలిపి డబ్బులు తీసుకొంటూ.. అక్రమంగా ఫేక్ డాక్యుమెంట్లు సృష్టిస్తున్నారని.. గతంలో కూడా గుడివాడ సబ్ రిజిస్ట్రార్ గా చేసినప్పుడు ఒక రిటైర్డ్ జడ్జిగారి ఆస్తికి భూ కబ్జాదారులతో కలిసి అక్రమాలకు పాల్పడ్డారని అలాగే నేడు తమ ఆస్తులను కొట్టేయడానికి ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించేందుకు యత్నిస్తున్నాడన్నారు.. తమ దగ్గర ఉన్న ఒర్జినల్ పాసు పుస్తకాలు చూపించినా.. సబ్ రిజిస్ట్రార్ బుద్ధి మారకుండా కబ్జాదారుల దగ్గర 30 లక్షలు లంచం తీసుకోని తప్పుడు పత్రాలు సృష్టించేందుకు యత్నిస్తున్నాడని బాధితులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.


- ఏపీఎస్ఎస్ఏటీ–ఆర్డీ సంస్థలో గత పదేళ్ళుగా డీఆర్‌పీలుగా విధులు నిర్వహిస్తున్న సమయంలో కొందరి అధికారులు పక్షపాత ధోరనితో తమను తాత్కాలికంగా ఉద్యోగాల నుండి తొలగించారని.. దీనిపై పోరాటం చేసి హైకోర్టుకు వెళ్లగా... తమను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు చెప్పినా.. కాని డైరెక్టర్ ఎమ్. జగదీష్ తమను ఉద్యోగాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని.. గ్రీవెన్స్ లో బాధితులు వాపోయారు. తాము ఆఫీసుకు వెళితే జగదీష్ వాళ్ల బావ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ తో చెప్పి చర్యలు తీసుకొంటామని బెదిరిస్తున్నారని వాపోయారు.

- తాను టీడీపీలో పనిచేస్తున్నానని... తన అక్క దివ్యాంగురాలని, పింఛన్ రాకుండా 2019 లో వైసీపీ నేతలు కట్ చేయించారని దీంతో మనస్తానికి గురైన తన ఆక్క ఆత్మహత్య చేసుకొందని.. ఆ పింఛన్ పైనే తన తల్లి ఆధారపడి జీవించేదని.. తాము పనుల కోసం వలసలు పోవడం వలన తమతల్లిని దగ్గర ఉండి చూసుకోలేని పరిస్థితి లేదని. కావున దయచేసి తన తల్లికి పింఛన్ మంజూరు చేయాలని అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం నక్కనదొడ్డి గ్రామానికి చెందిన శంకర్‌నాయక్ వాపోయాడు.

- అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి చెందిన దేవవరపు రఘు విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని అక్రమంగా 22 ఏలో నమోదు చేశారని.. దాంతో ప్రభుత్వం నుండి తమ భూములకు రావాల్సిన బెన్ఫిట్స్ అందడంలేదని.. అక్రమ నమోదును తొలగించి రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాడానికి అవకాశం ఇవ్వాలని వేడుకున్నాడు.



- తూర్పు గోదావరి జిల్లా తుని మండలం డి.పోలవరం గ్రామానికి చెందిన లగుడు రమణమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తన తల్లి వీలునామా ద్వారా తనకు సంక్రమించిన 1.25 ఎకరాలను తన సోదరుడు గుడపర్తి అప్పలనాయుడు అధికారులతో కుమ్మక్కై రెవెన్యూ రికార్డుల్లో తన పేరును తొలగించారని.. అక్రమంగా తన పేరును రికార్డుల్లో అధికారులు, తన సోదరుడిపై చర్యలు తీసుకోవాలని.. తన పేరును రెవెన్యూ రికార్డుల్లో యథావిధిగా ఉంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



- పట్టుగూళ్లు కొని రీలింగ్ చేయుటకు సరిపడు స్థలం లేక స్థలం కోసం అధికారులకు విన్నవించుకోగా.. సెలక్షన్ కమిటీమెంబర్స్ ద్వారా రెండు సంవత్సరాల క్రితం మదనపల్లిలోని సిల్క్ రీలింగ్ కాలనీలో డీఐపీ సిస్టమ్ ద్వారా 11 మందికి స్థలం మంజూరు చేసేందుకు సిఫారుసు చేశారు. అది పెండింగ్ లో ఉండగా .. ఇటీవల రిటైర్డ్ అయిన డీఎస్ఓ రాజశేఖర్ రెడ్డి వైసీపీ వారికి మాత్రమే స్థలాలు అగ్రిమెంట్ చేసి తాను డబ్బులు ఇవ్వని కారణంగా.. టీడీపీ వ్యక్తి అన్న సాకుతో తనకు స్థలాన్ని అగ్రిమెంట్ చేయలేదని.. దీనిపై సెరికల్చర్ డీడీ గుంటూరులో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అతను వాపోయాడు.

- ప్రకాశం జిల్లా దర్శి మండలం, కృష్ణాపురం గ్రామానికి చెందిన ఏడుకొండలు విజ్ఞప్తి చేస్తూ.. 2018 లో గ్రామంలోని బీసీ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని వాటికి సంబంధించిన బిల్లులు ఇంకా రాలేదని ఆ బిల్లులను వెంటనే ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

- రూరల్ ప్రాంతాల్లో పనిచేస్తున్న డాక్టర్లకు గతంలో పీజీ కోర్సుల్లో చేరేవారికి 30 శాతం రిజర్వేషన్ కల్పించేవారని.. దాన్ని నేడు జీవో నెంబర్ 85 ను తీసుకొచ్చి 15 శాతానికి తగ్గించారని.. దాంతో పాటు కాలేజీలను కూడా కుదించారని, దాని వలన ప్రభుత్వ డాక్టర్లకు అన్యాయం జరుగుతోందని.. కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రైవేట్ డాక్టర్లను ప్రోత్సహిస్తూ.. వారికి రూ. 3 లక్షల వరకు జీతాలు చెల్లిస్తోన్నారని.. తమకు అంత జీతాలు ఇవ్వకపోయినా..



పీజీ పూర్తిచేయడానికి గతంలో ఇచ్చిన రిజర్వేషన్ ను కొనసాగించి దానికి తగిన వేతనం ఇచ్చేలా చూడాలని పలువురు డాక్టర్లు నేడు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.

- తన పేరు ఘూన్సీ రాణి అని. తనుకు ఇప్పటికే 76 సంవత్సరాలు వచ్చాయని. కనదుర్గమ్మ వారధి నిర్మాణం అని చెప్పి.. తన తండ్రి ఇచ్చిన స్థలాన్ని ప్రభుత్వం తీసుకోని ఎటువంటి పరిహారం ఇవ్వలేదని.. స్థలాలు కోల్పోయిన బాధితులకు డబ్బులు స్థలాలను పరిహారంగా ఇచ్చినా తనకు మాత్రం ఏ పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆమె గ్రీవెన్స్‌లో వాపోయారు. తన భర్త చనిపోయాడని వృద్ధాప్యం కారణంగా ఏ పనిచేసుకోలేనని. ఉన్న స్థలాన్ని కూడా ప్రభుత్వం లాక్కొని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేసింది.






8
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 23, ఆగస్టు 2024

# తమ్మినేనికి నకిలీ డిగ్రీ తలనొప్పి

- మరికొద్ది రోజుల్లో తేలనున్న నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ బాగోతం



**అమరావతి, మహానాడు:**
మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం బండారం బయటపడనుంది. సీతారాం నకిలీ డిగ్రీ సర్టిఫికేట్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్‌కి గురువారం ఎమ్మెల్యే కూన రవికుమార్, శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సాధికార కమిటీ కన్వీనర్ పల్లి సురేష్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులోని వివరాలివి. సీతారాం... హైదరాబాదు, ఎల్బీనగర్‌లో గల మహాత్మా గాంధీ లా కాలేజీలో మూడేళ్ళ కోర్సుకు ఫోర్జ్ అండ్ ఫ్యాబ్రికేటెడ్ (నకిలీ) డిగ్రీ సర్టిఫికేట్ తో అడ్మిషన్ పొందారు.

ఈ వ్యవహారంపై 2022వ సంవత్సరం నుండి పోరాటం చేసినా ఫలితం లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి స్పీకర్ తమ్మినేని సీతారాం పైన, ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డిపై చీఫ్ జస్టిస్ కి, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కి, రాష్ట్రపతి కి అన్ని వివరాలతో ఫిర్యాదు చేశారు. అయితే, ఒక్క రాష్ట్రపతి కార్యాలయం నుండి విచారణ చేయమని మాత్రమే ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీకి లెటర్ వచ్చింది. అయినా సరే గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో నాటి చీఫ్ సెక్రటరీ ఎటువంటి విచారణ జరపలేదు.

రాష్ట్రపతి కార్యాలయం నుండి గురువారం మళ్ళీ వచ్చిన లేఖను జతపరుస్తూ తమ్మినేని సీతారాం పొందిన నకిలీ డిగ్రీ (ఫేక్, ఫోర్జ్ అండ్ ఫ్యాబ్రికేటెడ్) సర్టిఫికేట్‌ను పొందుపరిచి ప్రధాన కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఎక్కడ కూడా పరీక్ష రాయలేదని, అటువంటి డిగ్రీ సర్టిఫికేట్‌ను ఎక్కడా ఇవ్వలేదని ఇది ఫ్యాబ్రికేటెడ్ డిగ్రీ సర్టిఫికేట్ అని చాలా స్పష్టంగా బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వారు ఇచ్చిన లేఖలు ఆ ఫిర్యాదులో పొందుపరిచారు.

ఈ ఫేక్ డిగ్రీ సర్టిఫికెట్ను పెట్టి మహాత్మా గాంధీలా కాలేజీలో మూడేళ్ళ డిగ్రీ అడ్మిషన్ పొంది ఉన్నారని ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ వారు ఇచ్చిన అన్ని లేఖలను జతపరిచి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై సీఐడీతో విచారణ జరిపించాలని ఆ ఫిర్యాదులో కోరారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక దర్శనాలు రద్దు

**తిరుమల, మహానాడు:**
తిరుమల శ్రీవారి నవాహ్నిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు శ్రీవారి ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక



దర్శనాలను అక్టోబరు మూడోతేదీ నుండి 12వ తేదీ వరకు టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో స్వామివారి వాహనసేవలు వీక్షించేందుకు సామాన్య భక్తులు సాధారణం కంటే అధికంగా విచ్చేస్తారు. ఈ దృష్ట్యా వారికి సంతృప్తికరంగా దర్శనం కల్పించేందుకు బ్రహ్మోత్సవాలలో బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను దేవస్థానం రద్దు చేసింది.

ఇందులో భాగంగా అక్టోబరు మూడోతేదీ(అంకురార్పణం) నుండి 12వ తేదీ (చక్రస్నానం) వరకు ప్రతి రోజు వయో వృద్దులు, దివ్యాంగులు, ఏడాదిలోపు చిన్న పిల్లల తల్లిదండ్రులకు టీటీడీ రద్దు చేసింది. విఐపి బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే టీటీడీ పరిమితం చేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరుతోంది.

## జవాబుదారులుగా పనిచేసి
# ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

- టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతోందని.. అందుకు మీ అందరి సహకారం అవసరం అని టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ లక్ష్మి అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశా





నిర్దేశం చేశారు. తాళ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అధికారులతో, ప్రజాప్రతినిధులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు... అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళ వలె ముందుకు తీసుకువెళుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలను పక్కనపెట్టి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు.

ముఖ్యంగా రోడ్ల అభివృద్ధికి గ్రామీణ రోడ్ల అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కేంద్ర నిధులను రప్పిస్తున్నారు. కేంద్రం కూడా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తోంది.

అందుకే మన వంతుగా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. తాళ్లూరు మండలంలో సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే మొగలిగుండం రిజర్వాయర్ పనులు పురోగతిపై ఆమె అధికారులతో చర్చించారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు నాయకులకు ఎట్టి పరిస్థితుల్లో బిల్లులు చేయవద్దని ప్రతి రూపాయి ప్రజల సొమ్ముగా భావించి పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరు మండల ఎంపీపీ తనికొండ శ్రీనివాస రావు, మండలం లోని వివిద హొదాల్లో ఉన్న టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శం నటుడు చిరంజీవి

- దర్శి టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**
దర్శిలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు జరిగాయి. దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద మెగా అభిమానుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ లలిత్ సాగర్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ.. అందరికీ అన్నయ్య ఆప ద్బాంధవుడు, సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టించిన మెగాస్టార్ చిరంజీవి జన్మదినం జరుపుకోవడం ఎంతో ఆనం దంగా ఉంది. ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు వలె సహాయం చేసే రియల్ హీరో చిరంజీవి నిన్న కేరళలో జరిగిన తుపాను బాధితులకు అందరికంటే మిన్నగా ఐదు కోట్లు ఆర్థిక సహాయం అందించిన సేవా తత్పరుడు చిరంజీవి. చిరంజీవి సినిమాలలోనే కాకుండా సమాజం కోసం సమాజ హితం కోసం పాటుపడే గొప్ప వ్యక్తిగా కొనియాడారు. ఎన్నికల్లో కూటమి ప్రభు త్వానికి పరోక్షంగా అండదండలిచ్చి ఆయన అభిమానులతో మన ప్రభుత్వాన్ని ఏర్పడేందుకు చిరంజీవి అన్నయ్య సహకరించారు. ఆయన సహకారాన్ని మనం మర్చిపోలేం.. ఆనాడు ఎన్టీఆర్, ఏఎన్నార్, సూపర్ స్టార్ కృష్ణ




నేడు చిరంజీవి రియల్ హీరోలుగా చెప్పవచ్చని గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. అటోసినిమా రంగంలో ఇటు నిజ జీవితంలో మెగాస్టార్ చిరంజీవిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మెగాస్టార్ అండ్ పవన్ కళ్యాణ్ అభిమానులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ‘వారధి’లో విదేశీ మహిళ వినతి

- సమస్యలు పరిష్కారమే మాధ్యేయం
- రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**విజయవాడ, మహానాడు:**
యుకేకు చెందిన స్టార్టప్ సిఇఒ నాటలీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ ని కలిసి పలు సమస్యలు పై చర్చించారు. నాటలీ సాంకేతిక రంగాల్లో ను ఎడ్యుకేషన్ రంగంలోను పని చేస్తున్నారు. అయితే ప్రపంచ వ్యాప్తంగా 190 మిలియన్ మహిళలు ఎండ్రోమెట్రియాసిస్ సమస్యతో బాధపడుతున్నారు. వారికి ఉపశమనం కలిగించేం



దుకు ప్రయత్నం చేస్తానని ప్రభుత్వం వైపు నుంచి సహకారం కోరారు. సమస్య పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని మంత్రి బదులిచ్చారు. విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమం గురువారం జరిగింది.

ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి.. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తున్నాం. వారధి కార్యక్రమం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే కార్యక్రమం బీజేపీ చేపట్టింది. వారి ఇబ్బందులు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండి సమస్యలను పరిష్కరిస్తున్నాం.. ప్రజల నుంచి సమస్యలు, ఫిర్యాదులు తీసుకుని అధికారులతో మాట్లాడుతున్నాం... మరికొన్ని సమస్యలను సంబంధిత శాఖలకు పంపి.. ఫాలో అప్ చేస్తున్నాం.. యాక్షన్ ప్లాన్ పెట్టుకుని.. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం... ఎక్కువగా భూసమస్యలు, ఆరోగ్యానికి సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయి..

ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి అనేక ప్రణాళికలు సిద్ధం చేశాం... మూడు కేటగిరీలుగా సమస్యలను గుర్తించి.. తక్షణం చేయాల్సినవి ముందు పూర్తి చేస్తున్నాం.. ఆర్థిక వనరులను కూడా దృష్టిలో ఉంచుకుని వసతులపై చర్యలు తీసుకుంటున్నాం... మెడికల్ పరికరాలు, ఇతర సదుపాయాలపై ఆడిట్ చేస్తున్నాం... త్వరితగతిన ప్రభుత్వ ఆసుపత్రుల రూపరేఖలు మార్చి ప్రజల్లో నమ్మకం పెంచేలా చేస్తాం...

త్వరలోనే సర్కారు దవాఖానాల్లో ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సేవలు అందేలా చేస్తాం.. వందకు పైగా వినతులు రాగా 70వరకు పరిష్కార మార్గాలు సూచించారు.. 15సమస్యలు వరకు సిఎం రిలీఫ్ కు సంబంధించినవి కావడంతో ఫోన్ ద్వారా పరిష్కరించారు.

మంత్రితో పాటు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ్ రాజు, పార్టీ సీనియర్ నేత వల్లూరు జయప్రకాష్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, వారధి కో ఆర్డినేటర్ కిలారు దిలీప్, మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో మళ్లీ జగన్ “రెడ్డి కార్పెట్”

- ముగ్గురు ప్రధాన కార్యదర్శుల నియామకం
- అందులో ముగ్గురు రెడ్లే
- శ్రీకాంత్ రెడ్డి సతీష్ రెడ్డి చెవిరెడ్డిలకు కొత్తగా సమన్వయ బాధ్యతలు



**విజయవాడ, మహానాడు:**
వైసిపిని ఓటమి బాట నడిపించిన ఆ పార్టీ అధినేత జగన్ కు.. ఇంకా కుల పిచ్చి పోయినట్లు లేదు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న నేపథ్యంలో.. తన పార్టీపై ఉన్న కులముద్ర ను చెరిపేసి.. ‘అందరి వాడి’నని అనిపించుకుంటారన్న భ్రమలు ఆ పార్టీ నేతలకు తొలగిపోయాయి.

తాజాగా సమన్వయం కోసం నియమించిన ముగ్గురు ప్రధాన కార్యదర్శుల పేర్లు పరిశీలిస్తే.. జగన్ తన పార్టీలో రెడ్డి కార్పెట్ కొనసాగించేందుకు..ఏమాత్రం భయపడటం లేదని స్పష్టమవుతోంది. ప్రధాన కార్యదర్శులుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీష్ రెడ్డి గడికోట శ్రీకాంత్ రెడ్డిని నియమించడం ద్వారా తనది రెడ్డి పార్టీనే అని జగన్ విస్పష్టంగా ప్రకటించి నట్లయింది.

అలాగే కొన్ని అనుబంధ విభాగాలకు కూడా పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ నియామకాలు చేశారు. వైయస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను నియమించారు.

బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌ను నియమించారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబును నియమించారు.

చేనేత విభాగం అధ్యక్షుడిగా గంజి చిరంజీవిని నియమించారు.

విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా పానుగంటి చైతన్యను నియమించారు.

ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలను మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుకు అప్పగించారు.





# బాధితులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు పరామర్శ

**అనకాపల్లి, మహానాడు:**
అచ్యుతాపురం ఘటన బాధితులను, వారి కుటుంబాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు గురువారం పరామర్శించారు. అనకాపల్లి ఉషాప్రైమ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు, వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అచ్చుతాపురం సేజ్ లో జరిగిన ఫార్మా ప్రమాదం దురదృష్టకర సంఘటన అని వ్యాఖ్యానించారు. ఇండస్ట్రీలలో మూడు నెలలకు ఒక్కసారి ఆడిట్ జరగాలని సూచించారు.

భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా సేఫ్టీ మెథడ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి కఠినమైన నిబంధనలు అమలు చేసేలా చర్యలు చేపడతామని చెప్పారు.

# తెలంగాణ గ్రూప్-2 కొత్త షెడ్యూల్


**హైదరాబాద్, మహానాడు:**
తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్ వచ్చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్టు టీజీపీఎస్సీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లోనే జరగాల్సి ఉంది. కానీ, డీఎస్సీ, గ్రూప్ -2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన టీజీపీఎస్సీ.. తాజాగా పరీక్షల షెడ్యూల్‌ని విడుదల చేసింది. మొత్తం 783 గ్రూప్- 2 పోస్టులకు 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 23, ఆగస్టు 2024

## తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు శుభవార్త

- జనవరి నుండి సన్న బియ్యం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, మహానాడు: తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు జనవరి నుండి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అంత్యోదయ కార్డులను పెంచే విషయాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.
రేషన్ డీలర్లు పిడిఎఫ్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే రేషన్ డీలర్ రద్దుతో పాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని రేషన్ దుకాణాలలో సబ్సిడీపై గోధుమలు పంపిణీ చేస్తామన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లకు, అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసే రేషన్ బియ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1,629 రేషన్ డీలర్ పోస్టులను భర్తీ చేయాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.



## అనధికార హోర్డింగ్స్‌పై కమిషనర్ కన్నెర్ర

గుంటూరు, మహానాడు: నగరపాలక సంస్థ అనుమతితో నగరంలో ఏర్పాటు చేసిన ప్రతి ప్రకటన బోర్డుకు నిర్దేశిత మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజులు చెల్లించాలని, ఫీజులు చెల్లించని, అనుమతి లేని బోర్డులను తొలగిస్తామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణ ప్రణాళిక అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో ఫీజులు చెల్లించని, అనధికార హోర్డింగ్లు, బోర్డులను, ఫ్లెక్సీలను



తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బుధవారం నుండి నగరంలో పట్టణ ప్రణాళిక అధికారులు నగరంలో సుమారు 120కి పైగా అనధికార హోర్డింగ్ లను తొలగించారన్నారు. అనధికార బోర్డు, హోర్డింగ్స్ నగరంలో ఉండడానికి వీలు లేదని, అటువంటి వాటిని వెంటనే తొలగించడానికి పట్టణ ప్రణాళిక అధికారులు స్పెషల్ టీంను అందుబాటులో ఉంచాలని సిటీ ప్లానర్ ని ఆదేశించారు. నగరంలో వార్డు సచివాలయాల వారీగా ప్లానింగ్ కార్యదర్శులు అనధికార, ఫీజులు చెల్లించని బోర్డులను గుర్తించి, వాటిని తొలగించాలన్నారు. పలు ప్రాంతాల్లో ఇష్టానుసారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, వాటిని కూడా తొలగించాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్ల విస్తరణ చేస్తున్నామని, కొందరు రోడ్ల మీద వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ కి అంతరాయం కల్గిస్తున్నారన్నారు. రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపులో రాజీపడకూడదన్నారు. పట్టణ ప్రణాళిక అధికారుల ద్వారా యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని, తమ క్షేత్ర స్థాయి పర్యటనలో ఎక్కడైనా అనధికార బోర్డులు గుర్తిస్తే సంబంధిత కార్యదర్శిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రకటనల బోర్డుల నిర్వహకులు తప్పనిసరిగా బకాయిలతో పాటుగా ప్రస్తుత ఏడాది డిమాండ్ కూడా చెల్లించాలన్నారు.

## మంత్రి లోకేష్‌తో కొమ్మాలపాటి భేటీ



ఉండవల్లి, మహానాడు: ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో గురువారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ భేటీ అయ్యారు. పల్నాడు జిల్లాలో పలు అంశాలపై లోకేష్‌తో చర్చించారు.



హైదరాబాద్ నార్సింగ్‌లో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల జగదీశ్వర్ రెడ్డి కుమార్తె రిత్వికా రెడ్డి నిశ్చితార్థానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


## జనాదరణలో బాబుకు నాలుగో స్థానం

- స్టాలిన్‌తో సమానమైన స్థానం
- రెండు నెలల్లోనే విశేష ఆదరణ
- మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో వెల్లడి

ఢిల్లీ,మహానాడు:
దేశంలో టాప్ 5 ముఖ్యమంత్రుల్లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు స్థానం లభించింది. టాప్ ముఖ్యమంత్రుల్లో ఆయన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌తో సమానంగా నాల్గవస్థానంలో నిలిచారు.

ప్రముఖ ఆంగ్లపత్రిక నిర్వహించే మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో టాప్ 5లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ సింగ్ మొదటిస్థానంలో ఉండగా, తరువాత స్థానం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌క్రేజీవాల్‌కు లభించింది. ఆయన గత కొన్నాళ్లుగా అక్రమ మద్యం కేసుల్లో జైలులో ఉంటున్నారు. అయినా ఆయనకు రెండో స్థానం లభించడం విశేషం.

తరువాత స్థానం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీకి లభించింది. నాల్గవ స్థానంలో దక్షిణాదికి చెందిన ఇద్దరు ముఖ్యమంత్రులకు లభించడం విశేషం. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌తో సమానంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాల్గవ స్థానంలో నిలిచారు.



చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి మూడు నెలలు కూడా నిండలేదు. అయితే..రెండున్నర నెలల్లోను ఆయన దేశ ప్రజలను ఆకర్షిస్తున్నారు. మూడు నెలల క్రితం టిడిపి ఆధ్వర్యంలోని కూటమి బ్రహ్మాండమైన మెజార్టీతో అధికారంలోకి వచ్చింది.

చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఇచ్చిన వాగ్ధానాలను నిలబెట్టుకుంటున్నారు. వాటిలో భాగంగా సామాజికపెన్షన్లను భారీగా పెంచారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రూ.7వేల రూపాయలు ఫించన్లు అందించారు. అంతే కాకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీనే.. జీతాలు ఇస్తున్నారు. అదే విధంగా పోలవరం, అమరావతి ప్రాజెక్టులను తిరిగి పట్టాలపైకి తెచ్చారు.

హామీ ఇచ్చినట్లు ప్రజలకు ఉచిత ఇసుకను సరఫరా చేస్తున్నారు. అదే విధంగా అన్నక్యాంటీన్లు ప్రారంభించి పేదలకు భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత పెద్దగా వైకాపా నాయకులపై కక్షసాధింపు చర్యలకు దిగకపోవడం, అభివృద్దే ఎజెండాగా పనిచేయాలని తన సహచరులకు చంద్రబాబు ఉద్బోధించడం ప్రజలకు ఆయనపై నమ్మకానికి కారణమైంది. మొత్తం మీద చూసుకుంటే పనిచేసే ప్రభుత్వంగా చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తిస్తున్నారు.

## బ్లాస్ట్ తర్వాత సహాయ చర్యల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం

- మాజీ మంత్రి అంబటి రాంబాబు

తాడేపల్లి,మహానాడు:
అచ్యుతాపురం సెజ్‌లో ఎసన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ బ్లాస్ట్ తర్వాత సహాయ చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. పాలన మీద ఏ మాత్రం దృష్టి లేని చంద్రబాబు ప్రభుత్వానికి రోజూ మా పార్టీని, జగన్‌ని నిందించడమే లక్ష్యంగా ఉందని, అందుకే ప్రతి ఘటననూ రాజకీయం చేసే యత్నం చేస్తోందని ఆయన ఆక్షేపించారు.

అచ్యుతాపురం సెజ్‌లో బ్లాస్ట్‌పైనా ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందన్న ఆయన, ఆ ప్రమాదాన్ని కూడా తమ పార్టీపై వేసేందుకు ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. ప్రమాద బాధితులను పరామర్శించిన సీఎం చంద్రబాబు.. గత మా ప్రభుత్వ హయాంలో 2019–24 మధ్య చోటు జరిగిన ప్రమాదాలు, మృతుల సంఖ్య గురించి మాట్లాడడం అసంబద్ధమని, అది కేవలం తమను నిందించడమే అని మాజీ మంత్రి వెల్లడించారు. ఆ దుర్ఘటనను రాజకీయం చేయడమే చంద్రబాబు వైఖరిలా కనిపించిందని అన్నారు.

థర్డ్ పార్టీతో ఆడిట్ చేయించి, దాన్ని అమలు చేయకపోవడం వల్లనే ఇదంతా జరిగినట్లు చూపే ప్రయత్నం చేశారని, మరోవైపు సీఎం చంద్రబాబు కూడా వైయస్ జగన్‌ను నిందిస్తూ.. గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ సర్వ నాశనం చేసిందని, అందు వల్ల తామేమీ చేయలేకపోతున్నామని చెప్పడం విడ్డూరమన్న మాజీ మంత్రి.. దానిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

గతంలో ఇదే సెజ్‌లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు చనిపోయినా, ఆనాడు చర్యలు తీసుకోలేదు కాబట్టి.. ఇవాళ జరిగిన ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని తేల్చి చెప్పారు. సేఫ్టీ ఆడిట్ చేస్తే, పరిశ్రమలు తరలిపోతాయని డిప్యూటీ



సీఎం పవన్‌కళ్యాణ్ చెప్పడాన్ని తప్పు బట్టిన అంబటి, ఆడిట్ చేస్తే పరిశ్రమల్లో భద్రత పెరిగేదని, ఇలా ప్రమాదాలు జరిగి కార్మికులు బలయ్యేవారు కాదని స్పష్టం చేశారు.

ఎల్జీ పాలిమర్స్‌లో ప్రమాదం జరిగినప్పుడు, అప్పటి సీఎం వైయస్ జగన్, బాధితులకు కోటి రూపాయల పరిహారం ఇప్పించారని మాజీ మంత్రి గుర్తు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు హయాంలో జరిగిన ఘటనలన్నింటినీ ప్రస్తావించిన ఆయన, ఆ తర్వాత ప్రమాదాల నివారణకు ఏం సేఫ్టీ తీసుకున్నారని ప్రశ్నించారు. పైగా ఇప్పుడు ఆ విషయంలో తమను నిందించడం ఏ మాత్రం సరికాదని అంబటి రాంబాబు తేల్చి చెప్పారు.

## ఇసుక స్టాక్ పాయింట్లు కలెక్టర్ లక్ష్మి పరిశీలన

గుంటూరు, మహానాడు:
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని మరింత సులభతరం చేయాలని నిర్ణయించిన మేరకు గురువారం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తుళ్ళూరు మండలంలోని తాళ్లాయపాలెం, లింగాయపాలెం ఇసుక స్టాక్ పాయింట్లను పరిశీలించారు. శుక్రవారం నుండి అనుమతి వున్న వాహనాలకే స్టాక్ యార్డులలో ప్రవేశం కల్పించేందుకు సంబంధించి తుళ్ళూరు మరియు తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అనుమతులు జారీ చేస్తామన్నారు. వాహనాల రద్దీని నియంత్రించేందుకు అలాగే వాహనాలకు వెయిటింగ్ ఛార్జీల సమస్య లేకుండా నివారించేందుకు ఇసుక యార్డుల వద్ద బుకింగ్ ఉండదన్నారు.

ఇసుక రవాణా చేసే వారు అవసరమైన ధృవ పత్రాలను తుళ్ళూరు, తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బుకింగ్ కేంద్రాల వద్ద అందజేసి ఆ మేరకు ఇసుక రవాణా అనుమతిని పొందవచ్చని తెలిపారు. ?ఈ



కార్యక్రమంలో డిపిఓ కె.శ్రీదేవి, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, డిప్యూటీ డైరెక్టర్ మైనింగ్ శాఖ చంద్ర శేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో సింథటిక్ ఉడ్, హైడ్రో ఫోయిల్ బోట్లు తయారు చేస్తాం

- మంత్రి జనార్ధన్ రెడ్డితో ఉడ్ కంపెనీ ప్రతినిధుల భేటీ
- రూ. 300 కోట్లతో రెండు కంపెనీలు పెట్టేందుకు సిద్ధం: ఆరియా గ్లోబల్ కంపెనీ
- ముఖ్యమంత్రితో చర్చించి అన్నివిధాలా సహకరిస్తామని మంత్రి వెల్లడి

వెలగపూడి, మహానాడు:
రాష్ట్రంలో బయో సింథటిక్ ఉడ్ తయారీ యూనిట్, హైడ్రో ఫోయిల్ బోట్లు తయారు చేసే కంపెనీలు పెట్టేందుకు 'ఏరియా గ్లోబల్' సింగపూర్, స్పెయిన్ కంపెనీ ముందుకు వచ్చింది. ఈ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్ రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని సచివాలయంలోని తన కార్యాలయంలో గురువారం కలిశారు. సహజసిద్ధమైన చెక్కకు ఏమాత్రం తీసిపోనివిధంగా ప్లాస్టిక్ వ్యర్థాల నుండి తయారు చేసే బయో సింథటిక్ ఉడ్ ను తాము చేయారు చేస్తున్నామని మంత్రికి వివరించారు. ఇది ప్రాక్టికల్ గా అనేక చోట్ల సక్సెస్ అయ్యిందని మంత్రికి తెలిపారు.

ఈ బయో సింథటిక్ ఉడ్ వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని పేర్కొన్నారు. అడవులను సంరక్షించేందుకు, వివిధ రంగాల్లో ఈ బయోసింథటిక్ వినియోగం వల్ల నిర్వహణ ఖర్చు కూడా తగ్గించేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని వివరించారు. అదేవిధంగా అధునాతన టెక్నాలజీతో



హైడ్రో ఫోయిల్ బోట్లు తాము తయారు చేస్తున్నామని మంత్రికి తెలిపారు.

ఈ బోట్లను ఇండియన్ నేవీకి త్వరలో సప్లయ్ చేయడానికి ఇప్పటికే చర్చలు సక్సెస్ ఫుల్‌గా పూర్తయ్యాయని, సప్లయ్ చేసే అంశంపై తుది నిర్ణయం నేవీ ఉన్నతాధికారుల వద్ద పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఈ బోట్లు తయారు చేసే కంపెనీని ఏపీలో నెలకొల్పి, ఇక్కడి నుండే బోట్లు తయారు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ బోట్లు సాధారణ బోట్ల కంటే వేగంగా, సురక్షితంగా ఉంటాయని పేర్కొన్నారు. ఇవి కోస్టల్ పెట్రోలింగ్ కు చాలా ఉపయోగకరమని వివరించారు. అందుకే ఇండియన్ నేవీ వీటిని తీసుకోవాలని చూస్తోందని తెలిపారు.

ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తే రాష్ట్రంలో బయో సింథటిక్ ఉడ్ తయారీ, బోట్ల తయారీ కంపెనీలను రూ.300కోట్ల పెట్టుబడితో పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి జనార్ధన్ రెడ్డికి సంపత్ కుమార్ పలు వివరాలు సమర్పించారు. దీనిపై మంత్రి జనార్ధన్ రెడ్డి స్పందిస్తూ...ఈ విషయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతామని తెలిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి కంపెనీలు పెట్టేందుకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. మంత్రి స్పందన పట్ల సంపత్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

## మహిళా జర్నలిస్టులపై దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన కేటీఆర్

హైదరాబాద్, మహానాడు:
రైతు రుణమాఫీ అసలు వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరితా, విజయారెడ్డిపై సీఎం అనుచరులు దాడి చేయటాన్నిభారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ లపై దాడి చేయటం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇందిరమ్మ పాలనగా ఫోజులు కొట్టే రేవంత్ రెడ్డి... మీ పాలనలో మహిళా జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. 'ఇద్దరు మహిళ జర్నలిస్ట్‌లు ఏం తప్పు చేశారు. రేవంత్ రెడ్డి లెక్క అడ్డమైన భాష మాట్లాడారా? ఆయన లెక్క బూతులు తిట్టారా?' అని నిలదీశారు.



కొండారెడ్డి పల్లెలలో రైతులకు రుణమాఫీ జరిగిందా అని తెలుసుకోవటానికి వెళితే... కాంగ్రెస్ గుండాలు దాడి చేయటమేమిటనీ ప్రశ్నించారు. ఆడపిల్లలని కూడా చూడకుండా బురదలో తోసి, కొట్టి, అసభ్యంగా ప్రవర్తించి వాళ్లకు అవమానం చేయటం ఎంత హేయమని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే...రుణమాఫీ వంద శాతం చేసింది నిజమైతే ఎందుకు భయం? ఎందుకు నువ్వు పుట్టిన ఇంటి ముందట ఇద్దరు ఆడబిడ్డలకు అవమానం చేశావని కేటీఆర్ ప్రశ్నించారు.

మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపైన వెంటనే కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహిళా కమిషన్ కూడా ఈ దాడిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 23, ఆగస్టు 2024



# ధైర్యంగా ఉండండి.. నేనున్నా..



(మొదటిపేజీ తరువాయి..)

ఒక ప్రభుత్వం కూడా వారసత్వంగా వచ్చే కొన్ని సమస్యల వల్ల ఎలాంటి ఇబ్బందులు వస్తాయో ఇది ఒక ఉదాహరణ. ఇక్కడ మనం చూస్తే ఎసెన్షియా అడ్వాన్స్ డ్ సైన్సెస్ ఫార్మా కంపెనీ రెడ్ కేటగిరీలో ఉండే కంపెనీ. 17 మంది చనిపోవడం, ఒకరికైతే 54 శాతం, మరొకరికి 24 శాతం, ఇంకొకరికి 17 శాతం, ఇంకొకరికి 10 శాతం కాలిన గాయాలయ్యాయి. మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. నేను మొదట.. తీవ్రంగా గాయపడినవారిని పరామర్శించాను. ఆ తర్వాత కేజీహెచ్ కి వెళ్లి చనిపోయిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడాను. సంఘటనలు చూసి చాలా బాధేస్తోంది. ఒక యువతి 4 నెలల ప్రెగ్నెంట్. వారికి ఒక బాబు కూడా. పెళ్లి జరిగి రెండేళ్లు కూడా కాలేదు. కానీ అతను చనిపోయాడు, ఆ అమ్మాయిని చూస్తే చాలా బాధేస్తుంది . అవి చూసిన తర్వాత వాళ్లందరితో మాట్లాడి ఒక భరోసా ఇచ్చాం.

గత ఐదేళ్లలో 119 ఘటనలు.. మృతులు 120 మంది

ఈరోజు మనం ఇక్కడ చూస్తే.. సెజ్ లోకి వస్తే అచ్యుతాపురంలో 1,949 ఎకరాలు ఉంది. ఇక్కడ 95 ఫ్లాట్లు

## మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం..

చనిపోయినవాళ్లు ఒక్కొక్కరికీ రూ.కోటి ఆర్థికసాయం చేయడం, తీవ్ర గాయాలైనవారికి రూ.50 లక్షలు ఇవ్వడం, స్వల్పంగా గాయపడినవారికి రూ.25 లక్షలు ఇవ్వడం.. ఈ మూడు కేటగిరీల కింద ప్రకటన చేశాం. అయితే మనం ఆర్థికసాయం చేయొచ్చు కానీ కుటుంబాలను తీసుకురాలేం. చనిపోయినవారిని తీసుకురాలేం. అది వారికి జీవితాంతం తీరని లోటు. ఒకపక్క ఇండస్ట్రీస్ రావాలి.. రెండోపక్కన కూడా సేఫ్టీకి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఎవరైనాసరే ప్రాపర్ ఎస్వోపీ ఫాలో అయితే ఈ ప్రాబ్లమ్ వచ్చేది కాదు.



ఉన్నాయి. 66 ఫ్లాట్స్ అలాట్ చేశారు. అందులో 36 వచ్చాయి. 26 పనిచేస్తున్నాయి. ఇదే కాకుండా మనకు ఫార్మా ఇంకొకటి కూడా ఉంది. ఈ రెండు ఫార్మా యూనిట్లు 208 యూనిట్లు వస్తాయి సెజ్, నాన్ సెజ్ కలిపి. అలాంటిది వీటిలో పూర్తి స్థాయిలో సెక్యూరిటీ స్టాండర్డ్స్ కానీ జరగలేదు. ఇంకొకపక్కన చూస్తే.. గత ఐదేళ్లలో ఇక్కడ దగ్గర దగ్గర 119 ఘటనలు జరిగాయి 120 మంది చనిపోయారు. 2020లో నాలుగు జరిగాయి. 2021లో 3 జరిగాయి. 2022లో 4, 2023లో 5, 2024 ఇప్పటికివస్తే అచ్యుతాపురం, దీనికిముందు ఏప్రిల్ లో ఒక ఘటన జరిగింది. ఎల్జీ పాలిమర్స్ జరిగినప్పుడు.. దానికి దీనికి తేడా చూస్తే అది పాయిజనెస్ కెమికల్, ఇక్కడ పాయిజనెస్ కెమికల్ కాదు కానీ ఎక్స్ ప్లోజివ్ కెమికల్. బిల్డింగ్ ను చూస్తే చాలా భయంకరం. గోడల్ని గోడల్ని లేపుకుంటూ అక్కడ ఉండే మనుషుల్ని కూడా గోడకు పైన ఫెన్సింగ్ మీద పడేసిన పరిస్థితి. అంటే అంత పవర్ ఫుల్ బ్లాస్ట్ అయ్యే పరిస్థితి. అక్కడి పరిస్థితి మీరంతా చూశారు కాబట్టి నేను పూర్తి డిటెయిల్స్ మాట్లాడట్లేదు.

### సేఫ్టీ నిబంధనలు పాటించడంలో విఫలం

ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగినప్పుడు ఒక హైపవర్ కమిటీ వేశారు. నామమాత్రంగా ఆర్డర్స్ ఇష్యూ చేశారు. ఎగ్జిక్యూషన్ జీరో. అందువల్ల ఈ పరిస్థితి వచ్చింది. జీవో 156 ఒకటి రిలీజ్ చేశారు. కాకినాడలో ఒక సంఘటన జరిగితే అప్పుడు కూడా జీవో 79 రిలీజ్ చేశారు. కానీ రెగ్యులారిటీ అథారిటీస్ మాత్రం నామమాత్రంగా చర్యలు తీసుకున్నారు తప్ప ఎక్కడా యాక్షన్ తీసుకోలేదు. దానివల్ల రిపీటెడ్ గా జరుగుతున్నాయి. ఏది ఏమైనా దీనిపై డిటైల్స్ ఎప్పటికప్పుడు చెప్తాం. ఫర్మ్ యాక్షన్ తీసుకుంటే తప్ప ఇక్కడ ఇవన్నీ ఫుల్ స్టాప్ పెట్టలేం. ఐ వాంట్ టు గో వెరీ క్లియర్లీ... నేను ఒకసారి అప్పీల్ చేస్తున్నా ఆల్ ఇండస్ట్రియలిస్టులకు. మీరు కూడా ఈ రెడ్ కేటగిరీలో ఉండే ఇండస్ట్రీస్ అన్నీ మీరు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వానికి కానీ, ప్రజలకు కానీ ఇండస్ట్రీస్ రావాలి, ఎంప్లాయిమెంట్ కావాలి, వెల్త్ క్రియేట్ చేయాలి. అదే సమయంలో ప్రజల సేఫ్టీ కూడా ఈక్వల్ ఇంపార్టెన్స్ ఇవ్వాలి.

### ఇంటర్నల్ సేఫ్టీ ఆడిట్

అందుకే అందరు పారిశ్రామికవేత్తలకు ఈ మీటింగ్ ద్వారా పిలుపిస్తున్నాం. తక్షణమే సేఫ్టీ మెజర్స్ అన్నీ మీరు ఇంటర్నల్ ఆడిట్ చేయండి. ఇంటర్నల్ ఆడిట్ చేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోండి. నేను కూడా డిపార్ట్ మెంట్స్ అందరికీ ఆదేశాలిచ్చాను. అన్ని శాఖలకు రేపు మళ్లీ ఒకసారి గట్టిగా ఆదేశాలిస్తాం. ఇప్పటికే ఇంతమునుపు అంతా కూడా కొన్ని మార్పులు తీసుకొచ్చాం. ఎన్ ఫోర్స్ మెంట్ ఏజెన్సీస్ అన్నీ ఒక కామన్ ప్లాట్ ఫామ్ మీదకి తీసుకొచ్చాం. ఎవరిపాటికి వాళ్లు పోయి ఇండస్ట్రీస్ అంతా కూడా ప్రతిరోజు పోయి గొడవ చేయడం కంటే ఈదర్ పొల్యూషన్ బోర్డ్, పొల్యూషన్ కంట్రోల్



బోర్డ్, లేబర్, బాయిలర్స్, ఫ్యాక్టరీస్, లీగల్ మెట్రాలజీ.. వీళ్లు ఐదు కూడా కంబైన్డ్ గా వెళ్లి ఇంకా కొన్ని ఏజెన్సీస్ ఉన్నాయి రెడ్ కేటగిరీ ఇండస్ట్రీస్ కి వీటికి. వీళ్లందరూ కూడా కంబైన్డ్ గా వెళ్లాలి, టీమ్ గా వెళ్లాలి. అది కూడా సిస్టమ్ డ్రివెన్ సెలక్షన్ వీళ్లు చేయడానికి వీల్లేదు ఆ రోజు మేము పెట్టినవాటిని అనలైజ్ చేయమని చెప్పాను ఇండస్ట్రియల్ మినిస్టర్, సెక్రటరీని. ఒక సిస్టమ్ లోనే వస్తుంది, ఎవరూ అడిగే పనిలేదు. వాళ్లు పోయి చెక్ చేస్తారు. చెక్ చేసిన తర్వాత 24 గంటల్లో రిపోర్ట్ ఇస్తారు. అవి కంపేర్ చేసి మళ్లీ సిస్టమ్ లో పెట్టాలి. అది పెట్టిన తర్వాత రాండమ్ కింద మళ్లీ అవసరమైతే ఒక ఆడిట్ చేస్తాం వేరే పార్టీని పంపించి వీళ్లు కాకుండా. అలాంటివి చేసి ఇండస్ట్రిలియస్ట్స్ ఎవరికీ ఇబ్బంది ఉండకూడదు. అదే సమయంలో వీళ్లు ఎక్కువ డబ్బులు సంపాదించాలి అనే ఉద్దేశంతో అసలు సేఫ్టీ మెజర్స్ ఫాలో కాకపోతే మాత్రం చాలా ప్రమాదం వస్తుంది. అందుకే ఈ సంఘటనను ఆధారంగా చేసుకుని ఒక హైలెవల్ ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. దీనిపై పూర్తి విచారణ చేస్తారు. ఈ ఇండస్ట్రీలో ఏమేం జరిగింది? ఏవేం సమస్యలు ఉన్నాయి? ఈరోజు నేను చూశాను ఇండస్ట్రీలో ఉండే అవకతవకలు కూడా, వాళ్లకు ఉండే ఇబ్బందులు కూడా. ఒకతను ఇండస్ట్రీ పెట్టాడు అతనికుండే ఆర్థిక ఇబ్బందుల వల్ల కానీ ఇంకొక పార్టనర్ ను తెచ్చుకున్నారు.

మొదట యాదగిరి రెడ్డి పెట్టాడు. తర్వాత డెక్కన్ కెమికల్స్ వచ్చారు. వీరిద్దరిలో గొడవలు వచ్చాయి. వాళ్ల గొడవల ప్రభావం కూడా దీనిపై పడే పరిస్థితి వచ్చింది. ఈరోజు ఇంత సీరియస్ ఇష్యూ జరిగిన తర్వాత, ఇంతమంది చనిపోయిన తర్వాత ప్రమోటర్ ఎవరైతే ఫ్యాక్టరీ పెట్టాడో ఆయన ఇక్కడ రావడం అతని ఫండమెంటల్ డ్యూటీ. ఆయన రాకుండా ఇక్కడ ఉండే ప్లాంట్ మేనేజర్కు అప్పచెప్పేసి వెళ్లిపోయిన పరిస్థితి. ఇంతవరకు మా అడ్మినిస్ట్రేషన్ కు టచ్ లోకి కూడా రాలేదు. అది కరెక్ట్ అప్రోచ్ కాదు. నాకు ఇండస్ట్రీస్ రావాలి, అదే మాదిరిగా ఇండస్ట్రియలిస్ట్సను గౌరవిస్తాం. మీరు కూడా బాధ్యత తీసుకోవాలి. 'ప్రతి పరిశ్రమా తమ భద్రతా ప్రమాణాలను సమీక్షించుకోవాలి'. బాధ్యత తీసుకోకుండా టేకిట్ ఫర్ గ్రాంటెడ్, మేం పెట్టుబడులు పెట్టాం, మా ఇష్ట ప్రకారం చేస్తాం అంటే కుదరదు. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి హెచ్చరిస్తున్నా. ఈ రిపోర్ట్ వచ్చిన తర్వాత ఎవరు తప్పు చేసినా వారిని వదిలిపెట్టేది లేదు, శిక్షిస్తాం, దీనిపై రాజీ పడేది లేదు. ఆఫీసర్స్ ఎవరైతే ఉన్నారో వీళ్లు పీరియాడికల్ గా వచ్చినటువంటి ఫైండింగ్స్ ఇచ్చారా? ఇస్తే యాక్షన్ తీసుకున్నారా? మళ్లీ ఎందుకు రివ్యూ చేయలేకపోయారు? అన్నింటినీ సమీక్షిస్తాం. తగిన చర్యలు తీసుకుంటాం.

ప్రమాద బాధిత కుటుంబాలను పూర్తిగా ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. అదేమాదిరిగా మేనేజ్మెంట్నే పే చేయమంటున్నాం నష్టపరిహారం వరకు. మేనేజ్మెంటే పే చేస్తారు. అది వాళ్లే ఇప్పటికే పే చేయించారు. రూ.కోటి అయితే వాళ్లే చెక్కులిచ్చారు. మొత్తం వాళ్లే ఇస్తున్నారు. ఇట్ ఈజ్ వెరీ క్లియర్. బాధితులకు కూడా అదే చెప్తున్నాం. పే చేసిన తర్వాత ఏవిధంగా ఈ కంపెనీ కానీ ఇవన్నీ చేయాలో చేస్తాం.

### సేఫ్టీ ఆడిట్ కోసం ఒక కమిటీ కూడా పెడతాం..

విశాఖపట్నంలో పరవాడ దగ్గర ఇంకొక ఫార్మా ఉంది. ఇక్కడ అచ్యుతాపురంలో ఒక ఫార్మా ఉంది. మోడల్స్ కూడా ఉన్నాయి దీంట్లో. అక్కడ డెవలపర్ ఉన్నారు, ఇక్కడ ఏపీఐఐసీ ఉంది. సెజ్, నాన్ సెజ్ ఉంది కొన్ని మిక్స్ డ్ ఉన్నాయి. కొన్ని



ఐలా లాస్ ఉన్నాయి. ఇవన్నీ కూడా ఇంప్లిమెంటేషన్ లో ఇంకా పకడ్బందీగా కొన్ని అఫ్లియంట్ ప్లాంట్స్ అన్నీ ఈ ఒక్క సెజ్కు మొత్తానికి ఒకటి ఉంది. కొంతమంది వాళ్లు పెట్టుకుంటున్నారు. ఏవిధంగా అనుసంధానం చేయాలి, ఎంత ఎఫెక్టివ్ గా పనిచేయించాలి అనే విషయాలు కూడా ఎగ్జామిన్ చేస్తాం. అల్టిమేట్గా దీన్ని కూడా సీరియస్గా ఆలోచిస్తున్నాం. ఏదైతే సేఫ్టీ ఆడిట్ కోసం ఒక కమిటీ కూడా పెడతాం. అది కూడా కానిస్టిట్యూట్ చేసి మొత్తం పకడ్బందీగా ఈ విశాఖపట్నంలో రాబోయే రోజుల్లో ఈ ఇండస్ట్రియలైజేషన్ జరుగుతుంది. అదే సమయంలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ కమ్ ఎంప్లాయిస్ కూడా వర్కవుట్ చేస్తాం.

2020లో జరిగిన ఎల్జీ పాలిమర్స్ ఘటనలో 12 మంది చనిపోయారు. 2020లోనే హిందుస్థాన్ షిప్యార్డులో జరిగిన ఘటనలో 11 మంది చనిపోయారు. లారస్ లో కూడా ఒక యాక్సిడెంట్ జరిగింది. అది జరిగాక ఇప్పుడు జరిగిన ఒక ఇన్సిడెంట్ జరిగింది. ఇవి కాకుండా ఇద్దరు ముగ్గురు అయితే కంటిన్యూగా జరుగుతున్నాయి. 27 డిసెంబర్ 2019లో జేఎస్పీసీలో స్మైలాక్స్ ల్యాబ్స్లో ఇద్దరు చనిపోయారు. విజయశ్రీ ఆర్గానిక్స్లో ఒకరు చనిపోయారు. ప్రతి 3 నెలలకు ఒకటి జరిగింది. 2020 మే 7న ఎల్జీ పాలిమర్స్ ప్రమాదంలో 12 మంది చనిపోయారు. 2020 జూన్ 30న పరవాడలో బెంజీన్ గ్యాస్లీకై ఇద్దరు చనిపోయారు. 2020 జూలై 13న పరవాడలో జేఎస్పీసీలో అగ్నిప్రమాదం జరిగి ఒకరు, 2020 ఆగష్టు 1న హిందుస్థాన్ షిప్ యార్డులో 11 మంది, 2021 సెప్టెంబర్ 21న అభిజిత్ ఫెర్రోస్లో గ్యాస్ లీక్, 2021 డిసెంబర్ 29న రామ్కీ ఫార్మాసిటీలో ట్యాక్సిక్ గ్యాస్ లీకై ఇద్దరు, 2021 డిసెంబర్ 25న పరవాడ ఫార్మా కంపెనీలో గ్యాస్ లీకై ఇద్దరు చనిపోయారు.

ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలా ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రమాదాలు జరుగుతున్నాయి. దానిపైన ఇచ్చిన కమిటీ కూడా ఎల్జీ పాలిమర్స్ అయిన తర్వాత కమిటీ వేశారు కానీ యాక్షన్స్ నామమాత్రం తీసుకోవడం, ఒక జీవో ఇష్యూ చేసి వదిలేయడం జరిగాయి. అంటే నిరంతరం జరుగుతూ ఉంటే దీనికి ఫుల్ స్టాప్ పెట్టలేకపోయారు. ఇప్పుడు ఎట్టిపరిస్థితుల్లో ఫుల్ స్టాప్ పెడతాం. ఆల్ ఇండస్ట్రీస్కు చెప్తున్నా నేను క్లియర్గా.. యూ మస్ట్ హేవ్ ఎ ఎస్వోపీ. చాలా క్లియర్ గా మీరు రెడ్ జోన్ ఇండస్ట్రీస్ అన్నీ ఫోకస్ చేయాల్సిన బాధ్యత మీపై ఉంది. ఒకసారి మీ ప్రొసీజర్స్ అన్నీ మీరు రివ్యూ చేసుకోవాలి. ఒకసారి మీరు రివ్యూ చేసుకున్న తర్వాత ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేసే బాధ్యత మీది.

రిపోర్ట్ రావడంతో పాటు డిపార్ట్ మెంట్స్ అన్నీ డేటా కోసం ఎక్సర్ సైజ్ చేయాలి. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎన్ని యాక్సిడెంట్స్ జరిగాయి, ఎక్కడెక్కడ ఫెయిల్ అయ్యాం, ఎంతమంది చనిపోయారు, అవన్నీ ఏవిధంగా స్ట్రీమ్ లైన్ చేస్తాం, శాఖాపరమైన రివ్యూలు కూడా ఏవిధంగా చేస్తున్నాం, అదేసమయంలో స్ట్రిక్ట్ గా ప్రతి ఒక్క వ్యక్తికి కూడా మేం చేసే సిస్టమ్స్ కానీ ఆ సిస్టమ్స్ లో వీళ్లు ఇన్స్ట్రక్ట్ చేసిన రెగ్యులారిటీ అథారిటీస్ వచ్చినప్పుడు ఇచ్చినటువంటి రికమెండేషన్స్ అన్నీ అమలు చేశారా? లేదా? చేయకపోతే వాళ్లపై ఎలా యాక్షన్ తీసుకోవాలి? ఇవన్నీ చేసి ప్రమాదాలను వీలైనంతవరకు తగ్గించడం, జీరో అనేది వీలు కాదు కానీ వీలైనంతరకు తగ్గించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాం. కుట్రలు చేసినా ఆ కుట్రలు కూడా ఎక్కువ రోజులు సాగవు. ఈ మధ్య కొన్ని జరుగుతున్నాయి. నేను అవి మాట్లాడటం లేదు. కుట్ర ఉందా? లేదా? ఎందుకంటే గుడ్డకాల్చి ముఖాన పారేసి తుడుచుకోమంటున్నారు. వీళ్లే వచ్చి విమర్శిస్తారు.

లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేయడంలో తెలుగుదేశం కానీ ఇప్పుడున్న ఎన్డీఏ కానీ వెనక్కిపోయే సమస్య ఉండదు. ఎవరైనా కుట్రలు చేసినా ఆ కుట్రలు కూడా ఎక్కువ రోజులు సాగవు. ఏదేమైనా ఇటీవల జరిగే సంఘటనలు, ఒక్కోసారి నాకు కూడా అనుమానం వస్తోంది. అంటే వారసత్వంగా వచ్చిన లెగసీ సమస్యలా? లేకపోతే ఇండస్ట్రీ కానీ ఇటు అడ్మినిస్ట్రేషన్ కానీ లెక్కలేనితనంలోకి వెళ్లిపోయారా? లేకపోతే ఈ యాక్సిడెంట్స్ అన్నీ మామూలే అనుకుంటున్నారా? నాకైతే అర్థం కావడంలేదు దీనికి పరాకాష్ట నిన్న జరిగింది. మేనేజ్ మెంట్ రాలేకపోయారు ఇక్కడికి. వారికి వివాదాలు ఉండొచ్చు. కానీ ఆయనకు సోషల్ రెస్పాన్స్ బులిటీ ఉంది. నేను వెంటనే నిర్ణయం తీసుకోవచ్చు. కానీ నేను రెండూ బ్యాలెన్స్ చేసుకోవాలి కాబట్టి ఆలోచిస్తున్నా.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుకుంటున్నాం. ఇక్కడ కావాల్సినటువంటి ట్రామా సెంటర్ కానీ, బర్న్ యూనిట్ వంటి హాస్పిటల్ తో పాటు ఫైర్ స్టేషన్ కూడా రావాల్సి ఉంది. కార్మికులకు ఏదైనా జరిగితే ఫస్ట్ ఎయిడ్ ఇవ్వడానికి వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంది అవన్నీ కూడా చేస్తాం. కాంప్రహెన్సివ్ డెసిషన్ తీసుకుంటాం. డిపార్ట్ మెంట్స్ తో రివ్యూ చేస్తాం. మా రూల్స్, రెగ్యులేషన్స్ , రెగ్యులేటరీ అథారిటీస్ యొక్క ఇన్స్ పెక్షన్స్ అన్నీ స్ట్రీమ్ లైన్ చేస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చూశాం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుకుంటున్నాం. గతంలో అమలు చేసిన విధానాలు, మరింత ఎఫెక్టివ్ అయిన నూతన ఆలోచనలను కూడా 3 నెలల్లో అన్నింటినీ తీసుకొస్తాం. 95 శాతం ఇండస్ట్రీస్ పెట్టినవారు బాధ్యత తీసుకుంటున్నారు. ఎక్కడో 1 లేదా 2 శాతం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారు.

స్టాఫ్ లేకపోతే పెంచుతాం. అవసరమైతే టెక్నాలజీస్ ను అడాప్ట్ చేసుకుంటాం. స్మెల్ ను గుర్తించే సెన్సార్స్ వస్తున్నాయి, లీకేజీలను గుర్తించే సెన్సార్స్ వస్తున్నాయి.. ఇండస్ట్రీస్ మేనేజ్ మెంట్ లు కూడా లేటెస్ట్ టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలి. శ్రీసిటీ బెస్ట్ ఇండస్ట్రియల్ జోన్. ఇక్కడే బ్యాండెక్స్ వచ్చింది బాగా జరుగుతోంది. ఇంకా చాలా వస్తున్నాయి. తప్పు చేసిన వారిపై మాత్రమే చర్యలు తీసుకోవాలి. ఎవరినీ ఉపేక్షించం. ఇన్వెస్టర్స్ నమ్మకం కోల్పోయేది కూడా లేదు రెండింటినీ బ్యాలెన్స్ చేస్తారీ ముందుకెళ్తాం.

గత ఐదేళ్లలో ఒక్క ఇన్వెస్ట్ మెంట్ రాలేదు, ఇప్పుడు ఉండే ఇండస్ట్రీస్ మీద పడ్డారు. ఎక్కడికక్కడ లూట్ చేశారు. సిస్టమ్స్ పనిచేయకుండా పర్సనల్ గా వెళ్లిపోయారు. అందువల్ల అన్నీ డెస్ట్రాయ్ అయిపోయాయి. ప్రతి ఇండస్ట్రీలో ప్రమాదాలు జరుగుతుంటే నాకే ఆశ్చర్యమేస్తోంది. ఏం జరుగుతోంది? ఏమవుతోందా? అని.

### ఇండస్ట్రీస్ రాకపోతే ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయలేము..

ఇండస్ట్రీస్ రాకపోతే ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయలేం.. వెల్త్ కూడా క్రియేట్ చేయలేం.. జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం కానీ అందర్నీ లోపల వేసేయండి, మొత్తం కొట్టేయండి, ఇండస్ట్రీస్ రాకుండా తరిమేయండి అంటే నష్టపోయేది మన పిల్లలే. మేం యజమాని వైపు కాదు యాంట్రిప్రెన్యూర్ వస్తేనే ఉద్యోగాలొస్తాయి. ఉద్యోగాలు రాకపోతే సన్యాసి సన్యాసి రాసుకుంటే ఏమొస్తుంది? రేపు పేదవాడ్ని ఏవిధంగా ఆదుకుంటారు? ప్రభుత్వానికి ఆదాయం ఎక్కడ నుంచి వస్తుంది? జీరో పావర్టీ సాధించాలంటే క్రియేట్ వెల్త్. వెల్త్ క్రియేట్ చేస్తేనే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. మా మీద నమ్మకంతోనే ప్రజలు మాకు 93 శాతం స్ట్రైక్ రేటుతో ఘన విజయం అందించారు. దానిని మేం నిరూపించుకోవాలి. అన్నీ బ్యాలెన్స్ చేయడమే మా పని. మేం అధికారంలోకి వచ్చి 70-80 రోజులు మాత్రమే అయ్యింది కదా. ఇక్కడ వెదర్ రిపోర్ట్ బట్టి సెన్సార్స్ కూడా పెట్టి ఎప్పటికప్పుడు ఫ్యాక్టరీస్ నుంచి ఎంత(గ్యాస్) వదిలిపెడుతున్నారు? ఏ టైమ్కి వదిలి పెడుతున్నారు? అన్నీ కూడా సమావేశం పెట్టి నిర్ణయం తీసుకుంటాం.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 23, ఆగస్టు 2024

## 'ఆయ్' చూసి ఎన్టీఆర్, బన్నీ మెచ్చుకున్నారు..
## థియేటర్లు బ్లాస్ట్ అవుతున్నాయి: డైరెక్టర్ అంజి

మ్యాడ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్.. తాజాగా ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. నయన్ సారిక హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాకి అంజి.కే.మణిపుత్ర దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా ఆగస్ట్ 15న విడుదలైంది. గోదావరి నేపథ్యంలో కామెడీ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. విడుదలకి ముందు నుంచి మంచి బజ్ అందుకున్న ఈ సినిమా.. విడుదలైన తరువాత బాక్స్ ఆఫీస్ వద్ద మంచి కలెక్షన్లు అందుకుంటూ.. బ్లాక్ బస్టర్ దిశగా పరుగులు తీస్తోంది. తాజాగా ఈ సినిమా డైరెక్టర్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో ముచ్చటించారు. సినిమా చూశాక ఎన్టీఆర్ గారు బావుంది.. కామెడీని బాగా డీల్ చేశావు.. క్లైమాక్స్ కూడా చాలా బాగా డీల్ చేశావు అన్నారు. అల్లు అర్జున్ గారి మాటలు మీరు వినే ఉంటారు. అందరూ థియేటర్లకి రావడం లేదు అంటారు కానీ.. మంచి సినిమా వస్తే ఖచ్చితంగా థియేటర్లకు వస్తారని నిరూపించావు. సెకండ్ సినిమా ఎప్పుడు తీస్తున్నావ్ అని మాట్లాడారు. మా ఫ్రెండ్స్ అందరూ చాలా హ్యాపీ. మా ఊర్లో సినిమా ఇంకా బాగా ఆడుతోంది. మా అమ్మానాన్నలకి సినిమాల గురించి పెద్దగా తెలియదు. కానీ ఏదో చేస్తున్నాడని అనుకుంటూ ఉంటారు. సినిమా హిట్ అయ్యాక అందరూ వచ్చి మీ అబ్బాయి సినిమా చాలా బాగా తీశాడని చెబుతున్నారు అని ఇవాళ పొద్దున్నే ఫోన్ చేసి చెప్పారు. నాకు చాలా సంతోషం వేసింది. నేను కూడా చాలా హ్యాపీ. అసలు పెద్ద సినిమాలు కూడా సరిగ్గా ఆడటం లేదనుకున్న సమయంలో చిన్న సినిమా అయినా అందరూ వచ్చి చూశారు. డబ్బులు ఎక్కువ వచ్చినందుకు నిర్మాత హ్యాపీగా ఫీల్ అవుతారు. సినిమా అందరికీ నచ్చడానికి కారణం సినిమాలో అన్నీ రియల్‌గా జరిగేవి. నాగ చైతన్య గారు కూడా అదే అన్నారు. థియేటర్లు అన్నీ బ్లాస్ట్ అవుతున్నాయి. దానికి కారణం అన్ని మనకు తెలిసిన పాత్రలు. ముసలాయన క్యారెక్టర్ కానీ అన్ని మా సైడ్ నేను చూసిన పాత్రలు. కొన్ని సీన్లు కూడా నిజంగా నాకు జరిగినవి నేను చూసినవే. అందుకే సినిమా బాగా కనెక్ట్ అయ్యింది. ముందు కథతో చాలా మంది హీరోల దగ్గరికి వెళ్లాను. కానీ కొన్ని కారణాల వల్ల నితిన్ గారిని కలవాల్సి వచ్చింది. కానీ ఇప్పుడు ఆయన లేకపోతే అసలు సినిమానే లేదు. నేను ఈరోజు మీ ముందు ఇలా కూర్చున్నానంటే కూడా దానికి కారణం ఆయనే. సినిమాలో కూడా ఆయన చాలా బాగా నటించారు. ఆయన్ని లైఫ్‌లో మర్చిపోలేను. ఆయన కథ వినే



విధానం కూడా చాలా బాగుంటుంది. కసిరెడ్డి కలెక్టివ్ డెసిషన్ కానీ అంకిత్ నా ఛాయిస్. అతను బాగా నటిస్తాడు అని తెలుసు. వాసు గారు కూడా షూటింగ్ ముందు డౌట్ పడ్డారు. కానీ రష్ చూశాక ఆయన చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. హీరోయిన్ కూడా చాలా బాగా నటించింది. తనకి తెలుగు అర్థం అవుతుంది. కానీ మాట్లాడలేదు. నాకు హిందీ రాదు. అయినా అలానే మాట్లాడేవాళ్ళం. వినోద్ గారిని నేను ఒకసారి చూడగానే వాసు గారికి ఫోటో పంపాను. ఆయన మంచి ఛాయిస్ అన్నారు.

## రాణి ముఖర్జీ, యష్ రాజ్ ఫిల్మ్స్ 'మర్దానీ' 10వ వార్షికోత్సవం



రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన బ్లాక్ బస్టర్ చిత్రం 'మర్దానీ'. ఈ సినిమా విడుదలై 10 ఏళ్లు అవుతుంది. 2014లో ఈ చిత్రం విడుదలైంది. 2019లో దీనికి సీక్వెల్‌ను రూపొందించారు.

ఈ రెండు చిత్రాలు సూపర్ హిట్ చిత్రాలుగా బాక్సాఫీస్ దగ్గర రాణించాయి. అలాగే ఈ సినిమాలకంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయ్యింది. మర్దానీ సినిమా మూడో భాగానికి సంబంధించి ఆకట్టుకునే వీడియోను మేకర్స్ విడుదల చేశారు. మర్దానీలో శివానీ శివాజీ రాయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రాణిముఖర్జీ నటించారు. న్యాయం కోసం పోరాడే వారి కోసం ధైర్యంగా నిలబడే పాత్ర ఇది. తనదైన నటనతో రాణి ముఖర్జీ ఆ పాత్రకు ప్రాణం పోశారు. లింగ వివక్షను చూపించే ఈ సమాజంలో ఓ స్త్రీ తన పాత్రను సమర్థవంతంగా ఎలా పోషించిందనేది.

## హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ టీమ్‌ను సొంతం చేసుకున్న అక్కినేని నాగ చైతన్య



టాలీవుడ్ యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య.. కొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. చైతుకి ఆటో మైబైల్స్ అంటే చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి కారు రేసింగ్స్ అన్నా, ఫార్ములా వన్ అంటే చాలా చాలా ఇష్టం. ఈ విషయాన్ని ఆయన పలు సందర్భాల్లో తెలియజేశారు.

అలాగే ఆయన ఇప్పుడు తనకు ఎంతో ఇష్టమైన రేసింగ్ కార్లను, మోటార్ సైకిల్స్‌ను కూడా సేకరిస్తుంటారు. అలాంటి ఇష్టమైన రంగంలోకి చైతన్య అడుగు పెట్టారు . ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ (ఐఆర్ఎఫ్)లో పోటీ పడే హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజీని నాగ చైతన్య సొంతం చేసుకున్నారు. దీని వల్ల ఆయన ఐఆర్ఎఫ్ నిర్వహించే ఫార్ములా 4లో భాగమయ్యారు. దీనికి సంబంధించిన రేసులు ఆగస్ట్ 24 నుంచి ప్రారంభం కానున్నాయి.

ఈ సందర్భంగా అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ "నాకు చిన్నప్పటి నుంచి మోటార్ స్పోర్ట్స్ అంటే చాలా ఇష్టం. ఫార్మాలా వన్‌ను ఎంతగానో ప్రేమిస్తాను. ఫార్ములా వన్‌లోని హైస్పీడ్ డ్రామా, వేగంగా కార్లు, బైక్స్ నడపటంలోని థ్రిల్ నన్నెంతగానో ఆకట్టుకుంటుంది. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ నాకు కాంపిటేషన్ కంటే ఎక్కువ అని నేను భావిస్తాను. నా ఫ్యాషన్‌ను చూపించుకునే చక్కటి వేదిక ఇదని నేను భావిస్తున్నాను. హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్‌ను సొంతం చేసు కోవటం ఎంతో ఆనందంగా ఉంది.

## 'మారుతి నగర్ సుబ్రమణ్యం' సక్సెస్ అయ్యి ఇటువంటి కథలు ఎక్కువ రావాలని కోరుకుంటున్నా

క్రియేటివ్ జీనియస్ సుకుమార్ భార్య తబిత సమర్పణలో ఆగస్టు 23న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'. ఇందులో రావు రమేష్ కథానాయకుడు. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి




రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ... అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి మరో జంటగా, హర్షవర్ధన్ కీలక పాత్రలో నటించారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా, సుకుమార్ విశిష్ఠ అతిథిగా విచ్చేశారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఫస్ట్ టికెట్ అల్లు అర్జున్ గారికి ప్రజెంట్ చేశారు. 'టికెట్ ఎంత పెట్టి కొంటున్నారు?' అని సుమ అడగ్గా... "సుకుమార్ సినిమా. కోటి రూపాయలు అయినా పెడతా" అని చెప్పారు అల్లు అర్జున్.

అల్లు అర్జున్ మాట్లాడుతూ... "నా ఫ్యాన్స్ అంటే నాకు పిచ్చి. నేను ఎప్పుడూ అంటూ ఉంటాను... హీరోని చూసి అందరూ ఫ్యాన్స్ అవుతారు, నేను నా ఫ్యాన్స్‌ను చూసి హీరో అయ్యా. సినిమా వచ్చి మూడేళ్లు అవుతుంది. మిమ్మల్ని ఇంకోసారి ఇంత ఇబ్బంది పెట్టను. ఎక్కువ సినిమాలు చేస్తా. సుకుమార్ గారి వైఫ్ తబితా సుకుమార్ గారు ప్రొడ్యూస్ చేశారు. 'పుష్ప 2' క్లైమాక్స్ షూట్ చేస్తున్నప్పుడు వచ్చి ఒక్కటే మాట అడిగారు... 'బన్నీ గారు నేను సినిమా ప్రొడ్యూస్ చేస్తున్నా. ఎలాగో సుకుమార్ గారు వస్తారు. మిమ్మల్ని కాకుండా నేను ఇంకెవరిని అడుగుతా' అన్నారు. ఆ మాట తర్వాత డిస్కషన్స్ లేవు, మాటల్లేవ్, మాట్లాడుకోడాలు లేవు. నాకు సుకుమార్ గారు అంటే ఎంత ఇష్టం అనేది చెబితే స్టుపిడ్ గా ఉంటుంది. ఇప్పటి వరకు చేసిన క్లైమాక్స్‌లతో పోలిస్తే మోస్ట్ డిఫికల్ట్ క్లైమాక్స్. ఆ పరిస్థితిలో కూడా 'వస్తున్నా తబిత గారు' అని చెప్పా. ఫ్రెండ్ అనుకో, ఇంకొకరు అనుకో, మనకు కావాల్సిన వాళ్ళు అనుకోండి... ఇష్టమైన వాళ్ళ కోసం మనం నిలబడాలి. నాకు ఇష్టమైతే వస్తా. నా మనసుకు నచ్చితే వస్తా. అది అందరికీ తెలిసిందే. తబిత భర్త సుకుమార్ గారు పాన్ ఇండియా రేంజ్‌లో ఉన్నారు. ఆయనకు కంగ్రాట్స్. నాకు ఇష్టమైన ఆర్టిస్ట్, మంచి ఫ్రెండ్ నిత్యా మీనన్. ఆవిడకు అవార్డు రావడం ఆనందంగా ఉంది. జానీ మాస్టర్, 'కార్తికేయ 2' చిత్ర బృందానికి కంగ్రాట్స్. నాకు 'బుట్ట బొమ్మ'తో పాటు ఎన్నో మంచి పాటలు చేసిన జానీకి, మన తెలుగు వారికి వచ్చినందుకు మనమంతా గర్వించాలి. ఇక, 'పుష్ప 2' విషయానికి వస్తే... సాధరణంగా ఏదైనా సినిమా గురించి చెప్పాలంటే నాకు భయం ఉంటుంది. సినిమా ఎలా వచ్చింది? అనేది జనం చెప్పాల్సిన విషయం. అందుకు భయపడతా. కానీ, 'పుష్ప 2' సినిమా వస్తున్న విధానం అభిమానులకు నచ్చుతుంది. డిసెంబర్ 6న అసలు తగ్గేది లే. ఇది మాత్రం ఫిక్స్" అని అన్నారు.

## వెర్స్ డబ్బింగ్ ప్రారంభం

మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బ లీడ్ రోల్స్‌లో ఎస్ ఒరిజినల్స్ అండ్ మూవీ వెర్స్ స్టూడియోస్ కలిసి నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నాయి. తాజాగా పూజ కార్యక్రమాలతో ఈ సినిమా డబ్బింగ్ పనులు మొదలు పెట్టారు. కొత్త దర్శకుడు ఏ ఆర్ సజీవ్ ఏ మూవీ ద్వారా పరిచయం అవుతున్నారు. సృజన్ యరబోలు, వివేక్ కృష్ణాని, సాధిక్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్రహ్మాజీ బ్రహ్మానందం శివన్నారాయణ, గోపరాజు విజయ్, సురభి ప్రభావతి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం జయ్ క్రిష్ .




దీపక్ ఎరగరా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. నంద కిషోర్ ఈమని డైలాగ్స్ అందిస్తున్నారు.

## ఆమెకు జాక్‌పాట్ రెమ్యూనరేషన్

ప్రభాస్, హను రాఘవపూడి కలయికలో కొత్త సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. ప్రస్తుతం దర్శకుడు లొకేషన్స్ ను వెతికే పనిలో బిజీగా ఉన్నాడు. ఇక ఫౌజీ అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో సోషల్ మీడియా స్టార్ ఇమాన్వీ ఇస్మాయిల్ ప్రధాన కథానాయికగా ఎంపికైంది. సోషల్ మీడియాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఇమాన్వీకి ముందుగానే మంచి ఫాలోయింగ్ ఉంది. అయితే ఎప్పుడైతే ప్రభాస్ సినిమాలో ఛాన్స్ అందుకుందో అప్పటి నుంచి అమ్మడి క్రేజ్ మరింత పెరిగింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకి ఇప్పటి వరకు 8 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. కెరీర్ మొదట్లోనే ప్రభాస్ తో ఛాన్స్ రావడం జాక్ పాట్ అనే చెప్పాలి. సీనియర్లు సైతం ప్రభాస్ తో నటించేందుకు పోటీ పడుతుండగా ఇప్పుడు హఠాత్తుగా ఇమాన్వి ఛాన్స్ కొట్టేసింది. దీంతో ఆమె ప్రతీ సినిమా ఇండస్ట్రీలో ఫోకస్ అవుతోంది. ప్రభాస్ సినిమా కంటే ముందు యూట్యూబ్ ద్వారా అమ్మడు సుమారు 2 లక్షల రూపాయల ఆదాయం పొందుతున్నట్లు పలు మీడియా నివేదికలు వెల్లడించాయి. అయితే ఇప్పుడు ఆమె ఒక సినిమా రెమ్యునరేషన్ లెక్క ఏకంగా 1 కోటి రూపాయలకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ సినిమాకు గాను కోటి వరకు రెమ్యునరేషన్ అందుతున్నట్లు టాక్. టాలీవుడ్‌లో కొత్తగా ప్రవేశించిన నటీమణులలో ఇంత భారీ మొత్తాన్ని పొందిన వాళ్లలో ఇమాన్వీ టాప్ లిస్టులో నిలిచింది. అప్పట్లో కత్రినా కైఫ్ 'మల్లీశ్వరి' సినిమాకు మొదటి 1 కోటి రూపాయలు తీసుకున్నట్లు ఒక టాక్ అయితే వచ్చింది. అలాగే ఇప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్స్ లలో కొందరు 2 కోట్ల కంటే తక్కువనే తీసుకుంటున్నారు. ఎన్నో హిట్స్ దక్కితే గాని ఇలాంటి ఆఫర్స్ రావు. కానీ ఇమాన్వీ సోషల్ మీడియా ఫాలోయింగ్ మరియు యూట్యూబ్ ప్రెజెన్స్ కారణంగానే ఈ స్థాయిలో రెమ్యునరేషన్ పొందిందని అంటున్నారు. అలాగే ప్రభాస్ సరసన నటించడం ద్వారా ఆమెకు పెద్ద నిర్మాణ సంస్థలు, దర్శకులు మంచి అవకాశాలు ఇస్తారన్న నమ్మకం కలుగుతోంది. రాబోయే సినిమాలకు కూడా అమ్మడు రెమ్యునరేషన్ కోటి కంటే ఎక్కువగానే డిమాండ్ చేసే అవకాశం ఉంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144